teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 173 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 19 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## దీపావళి నాటికి కొత్త ఆర్వోఆర్ చట్టం

### ఈ దిశగా ప్రభుత్వం సన్నాహాలు

### భూ కమిషన్ల ఏర్పాటు అంశంపై ఎక్కువగా వచ్చిన సూచనలు

హైదరాబాద్, అక్టోబరు 18 (తీన్మార్ న్యూస్): దీపావళి నాటికి కొత్త రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్) చట్టాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఇప్పటి వరకు ముసాయిదా ఆర్వోఆర్‌పై వచ్చిన సలహాలు, చేపట్టిన మార్పులు, పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన






## రాష్ట్రంలోని తొమ్మిది వర్సిటీలకు వీసీల నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ

రాష్ట్రంలోని తొమ్మిది విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్ లను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. పాలమూరు యూనివర్సిటీకి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ని నియమించారు.

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఓయూ వీసీగా ప్రొఫెసర్ కుమార్ మొగ్లారామ్, శాతవాహన యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, తెలుగు విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నిత్యానందరావును నియామకం అయ్యారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీకి వీసీగా ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్సిటీ వీసీగా ప్రొ.యాదగిరిరావు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను పేర్లను ప్రకటించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ప్రొఫెసర్ రాజి రెడ్డి నియామకం అయ్యారు.



## 26న విద్యుత్ ఉద్యోగ సంఘాల

# మహా ధర్నా

### డిమాండ్స్ నెరవేరకుంటే నిరసనకు సంఘాల హెచ్చరిక

### డిమాండ్స్ పరిష్కరించకపోతే సమ్మెకు సైతం సిద్ధం

### ప్రకటించిన రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్

“ ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల యాజమాన్యాలు తమ చిరకాల డిమాండ్‌లు నెరవేరకుంటే అక్టోబర్ 26న పెద్దఎత్తున నిరసనలు చేపడతామని ఉద్యోగుల సంఘాలు వెల్లడించాయి.




.. వివరాలు 2లో



## యాదగిరిగుట్ట నరసింహస్వామికి 60 కిలోల బంగారు తాపడం

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రభుత్వం 60 కిలోల బంగారు తాపడం పెట్టనుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గుడుల లడ్డూలను టెస్టింగ్‌కు పంపితే యాదగిరి గుట్ట లడ్డూ భేష్ అని రిపోర్ట్ వచ్చింది. వేములవాడ దేవస్థానం మాస్టర్‌ప్లాన్ త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే దేవాలయాల్లో 24 రకాల ఆన్‌లైన్ సేవలను అందించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. వేములవాడ రాజన్నకు 65 కిలోల బంగారంతో తాపడం చేయిస్తాం. బాసర సరస్వతి టెంపుల్ పునర్నిర్మాణం కోసం మాస్టర్‌ప్లాన్ రెడీ అయింది. వేములవాడను రూ.110 కోట్లతో అభివృద్ధి చేస్తాం అని మంత్రి సురేఖ తెలిపారు.



## హరీష్ రావు బంధువులపై కేసు నమోదు

### ఫాస్మో కంపెనీపైన పోలీస్ స్టేషన్‌లో ట్రెస్‌పాస్, చీటింగ్ కేసు

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు బంధువులపై కేసు నమోదైంది. హరీష్‌రావు తమ్ముడు, మరదలు, మేనమామతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు, ఫాస్మో కంపెనీపైనా మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ట్రెస్-పాస్, చీటింగ్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే

మిగతా 2 లో

## మూసీపై ప్రతిపక్షం రాజకీయం

### ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగదు

### మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి



హైదరాబాద్, అక్టోబరు 18 (తీన్మార్ న్యూస్): మూసీని ప్రతిపక్షం రాజకీయం చేస్తోందని, మూసీని కాపాడుకునే చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ ప్రభుత్వానికి ఉందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం సచివాలయంలో

మిగతా 2 లో



## యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం

### సీఎం రేవంత్ రెడ్డికి రూ. 100 కోట్ల చెక్కు అందజేత

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ. 100 కోట్ల చెక్కును అందజేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు నిరంతర మద్దతు ఉంటుందని గౌతమ్ అదానీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, దాన కిశోర్, తదితరులు

మిగతా 2 లో

## విద్యా కమిషన్‌కు సభ్యులను నియమించిన సర్కార్


### ఈ మేరకు ఉత్తర్వులు జారీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ కు సభ్యులను నియమించింది. విద్యా కమిషన్ ఛైర్మన్ గా ఆకునూరి మురళిని గతంలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించిన విషయం తెలిసిందే. విద్యా కమిషన్ మెంబర్స్ గా అక్టోబర్ 18న ( శుక్రవారం) ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, చెరగొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డిలను కేటాయించింది.

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): వీరు త్వరలోనే బాధ్యతలను తీసుకోనున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్యా కమిషన్ పని చేయనుంది. విద్యాకమిషన్ ఛైర్మన్ గా మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఉన్నారు. ఛైర్మన్ తోపాటు ముగ్గురు సభ్యులు, సెక్రటరీతో ఈ కమిషన్

మిగతా 2 లో



## సింగిల్ జడ్జి తీర్పుపై సవాల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

### గ్రూప్-1 ఎగ్జామ్స్‌కు లైన్ క్లియర్

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దుకు నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. దీంతో గ్రూప్-1 ఎగ్జామ్స్‌కు లైన్ క్లియర్

మిగతా 2 లో

## మూసి ప్రక్షాళనపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్

### ఇది సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానమే అంటూ విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): మూసి ప్రక్షాళనపై గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, సీఎం రేవంత్ రెడ్డి చేసిన అర్ధరహిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మూసీపై అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారన్నారు. ఢిల్లీకి మూటలు

మిగతా 2 లో





## మూసీ పునరావాస మహిళా సంఘాలకు ప్రభుత్వం రుణాలు

### 17 గ్రూపుల నుంచి రూ. 3.44 కోట్లు

### చెక్కులను అందజేసిన మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): మూసీ నది పునరావాస మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం రుణాలు ఇచ్చింది. పునరావాసం పొందిన 17 గ్రూపుల నుంచి రూ. 3.44 కోట్ల రుణాల చెక్కులు 172 మంది మహిళలు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో

మిగతా 2 లో

## డాక్టర్లు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు కీలక నిర్ణయం

### సెక్యూరిటీ, వయలెన్స్ ప్రివెన్షన్ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు స్టేట్ గవర్నమెంట్ కీలక నిర్ణయం తీసుకున్నది. అన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో సెక్యూరిటీ, వయలెన్స్ ప్రివెన్షన్ కమిటీలు

మిగతా 2 లో



## స్పెషల్ బ్రాంచ్ అధికారులతో సీపీ ఆనంద్ సమీక్ష

### నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఏడు జోన్లలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బందితో హైదరాబాద్ కమిషనర్ సివి ఆనంద్ కమాండ్

మిగతా 2 లో

# హరీష్ రావు బంధువులపై కేసు నమోదు

**మొదటి పేజీ తరువాయి**

మియాపూర్‌లో దండు లచ్చిరాజు అనే వ్యక్తికి చెందిన ఐదంతస్తుల ప్రాపర్టీని తన్నీరు గౌతం, బోయినపల్లి వెంకటేశ్వరరావు, గోని రాజకుమార్ గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతి, తన్నీరు పద్మజారావులు కబ్జా చేసినట్లు సమాచారం. ఇటీవల లచ్చిరాజుకు తెలియకుండానే ఆ ఇంటిని అమ్మేశారని బ్లాంక్ చెక్, బ్లాంక్ ప్రామిసరీ నోటుతో తనను చీట్ చేశారని లచ్చిరాజు మియాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అంతేకాదు తనకు వ్యతిరేకంగా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# సింగిల్ జడ్జి తీర్పుపై సవాల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

**మొదటి పేజీ తరువాయి**

అయింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. 8 మంది పిటిషనర్ల కోసం లక్షల మంది ఎందుకు ఇబ్బంది పడాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఇప్పటికే పరీక్ష రెండుసార్లు రద్దయిందని గుర్తుచేసింది. పరీక్షల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల అక్టోబర్ 21 నుంచి గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 27 వరకూ పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. వీరి కోసం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు. ప్రతి పరీక్ష కేంద్రంలోనూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. టీజీపీఎస్సీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్షల తీరును అధికారులు పర్యవేక్షించనున్నారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే 85 శాతం అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. వికలాంగులకు ఒక గంట అదనంగా కేటాయిస్తామని అధికారులు చెప్పారు.

# మూసీపై "ప్రతిపక్షం" రాజకీయం

**మొదటి పేజీ తరువాయి**

ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, చెరువులు, నదులను కాపాడే బాధ్యత మనందరిపై ఉండాలని పేర్కొన్నారు. 2016లో మూసీ రివర్ డెవలప్‌మెంట్ బోర్డ్‌ను జీవో నంబరు7 ద్వారా అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిందని, మూసీ రివర్ బౌండరీస్ ను గత ప్రభుత్వమే నిర్ణయించిందని చెప్పారు. మూసీ ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని గత సర్కారే నిర్ణయించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మునిసిపల్‌శాఖ తీసుకున్న నిర్ణయమని పేర్కొన్నారు. ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని, దానికి డైరెక్షన్ మినిట్స్ కూడా ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు దాన్నే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మూసీ పక్కన జీవించే ఏ ఒక్క పేదవాడికి అ న్యాయం జరగదని, ఇది సీఎం రేవంత్ రెడ్డి గ్యారెంటీ అని పేర్కొన్నారు. మూసీని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, రాత్రికిరాత్రే అభివృద్ధి సాధ్యంకాదనేది గుర్తుంచుకోవాలన్నారు. మూసీ నిర్వాసితులకు ఎలాంటి నష్టం జరగనివ్వబోమని హామీ ఇచ్చిన ఆయన పునరావాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో 14 గ్రామాలు మల్లన్న సాగర్‌లో మునిగిపోయాయని, భూ నిర్వాసితులకు నాడు ఏం న్యాయం చేశారని దామోదర ప్రశ్నించారు. పోలీసుల జులుం లాఠీ చార్జీలు, 144 సెక్షన్ విధించినదీ గుర్తుంచుకోవాలన్నారు. వారు తెచ్చిన రెండు భూసేకరణ చట్టాలను కోర్టు కొట్టివేసిందన్నారు. యూపీఏ సర్కారు 2013లో సమగ్ర భూసేకరణ చట్టం తెస్తే దాన్ని అమలు చేయలేదని విమర్శించారు. జీవో నంబర్ 123 తెస్తే ప్రజలు మీపై తిరుగుబాటు చేశారని, కోర్టుకు వెళ్లి ఆ జీవోను రద్దు చేయించుకున్నారన్నారు. రాజకీయమంటే గాలి మాటలు, అబద్ధపు ఆరోపణలు కాదని, ఇకనైనా అబద్ధాలు మానుకోవాలని బీఆర్ఎసకు హితవు పలికారు. తొమ్మిదిన్నరేళ్లలో రియల్ఎస్టేట్ ఎలా సాగిందీ కార్పొరేషన్ల ఏర్పాటుతో రుణాలు ఎలా తీసుకున్నదీ తమకు తెలుసని దామోదర అన్నారు.

# విద్యా కమిషన్‌కు సభ్యులను నియమించిన సర్కార్

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాటైంది. విద్యా రంగంలో మార్పులు, విద్యారంగం బలోపేతానికి ఈ కమిషన్ ను నియమించారు. ఉన్నత విద్యా నాణ్యతా, ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ప్రీ ప్రైమరీ నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు కమిషన్ సూచనలివ్వనుంది. త్వర లో విద్యాకమిషన్ చైర్మన్, సభ్యులను నియమించనున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఈ కమిషన్ పనిచేస్తుంది.

# స్పెషల్ బ్రాంచ్ అధికారులతో సీపీ ఆనంద్ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి**

కంట్రోల్ లో సమీక్ష నిర్వహించారు. పోలీస్ శాఖలో నిఘా విభాగం (స్పెషల్ బ్రాంచ్) ఎంతో కీలకమైందని, ఒక ప్రత్యేక వ్యవస్థగా పనిచేయాలని ఆయన అన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీపీ ఆనంద్ సూచించారు. సమాచారం సేకరించి ఇవ్వడం వల్ల ఉన్నతస్థాయి అధికారులకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. స్పెషల్ బ్రాంచ్ హైదరాబాద్ సిటీ పోలీసులకి మంచి సపోర్ట్ గా పని చేయాలని ఆదేశించారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది అధికారులు తమకు వచ్చిన సమాచారాన్ని సీక్రెట్ గా ఉంచాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు. ఇక్కడ పనిచేసేంతకాలం అంకితభావంతో పని చేయాలని.. ఎలాంటి చిన్న ఇన్ఫర్మేషన్ వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా హైయర్ ఆఫీసర్స్ కు షేర్ చేయాలని అన్నారు. బయటనుంచి కొత్తగా వచ్చిన వారిపై నిఘా ఉంచాలి. ఎక్కడైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించినా.. హోటల్, బస్తీ, కాలనీ వాసుల నుండి సమాచారం వచ్చేలాగా సోర్స్ ని క్రియేట్ చేసుకోవాలని స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి సిటీ పోలీస్ బాస్ చెప్పారు. సరిహద్దు దేశాల నుంచి హైదరాబాద్ కి పనుల నిమిత్తం వచ్చే వారిపైన నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు ఆయన. ప్రజలతో మమేకమై సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సమాచారాన్ని సేకరించే విధంగా పనిచేయాలని సీపీ ఆనంద్ సూచించారు.

# దీపావళి నాటికి కొత్త ఆర్వోఆర్ చట్టం

**మొదటి పేజీ తరువాయి**

ఫలితాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వివరించినట్లు తెలిసింది. ఈ ఏడాది జూలై చివరిలో కొత్త ఆర్వోఆర్ చట్టం ముసాయిదాను ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై ఆగస్టు 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అభిప్రాయ సేకరణకు పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. ఆ తరువాత వెంటనే జిల్లా కలెక్టర్లతో అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. రంగారెడ్డి జిల్లా యాచారం, నల్గొండ జిల్లా తిరుమలగిరి ప్రాంతాల్లో కొత్త చట్టం తీసుకురానున్న నేపథ్యంలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయగా వచ్చిన ఫలితాలను, సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముసాయిదా చట్టంలో మార్పులు, చేర్పులు చేపట్టారు. అలాగే గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఏర్పాటు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో భూ కమిషన్ల ఏర్పాటు వంటి అంశాలపై ఎక్కువ మంది నుంచి సూచనలు అందాయి. ముసాయిదాలో చేర్చిన పలు అంశాలపై సీఎంతో పొంగులేటి చర్చించినట్లు తెలిసింది. రాబోయే కేబినెట్ సమావేశంలో కొత్త ఆర్వోఆర్ చట్టంపై చర్చించే అవకాశం ఉందని, ఆ వెంటనే ఆర్డినెన్స్ లేదా ప్రత్యేక సమావేశాల ద్వారా చట్టాన్ని అమల్లోకి తీసుకొస్తారనే చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని ప్రకటన చేసింది. ఇప్పటికే ధరణి పోర్టల్ నిర్వహణను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీకి) అప్పగించిన ప్రభుత్వం భూమాత పోర్టల్ ఏర్పాటుకు మార్గం సుగుమం చేసింది. ధరణి పోర్టల్ వల్ల పెండింగ్‌లో ఉన్న 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులను భూమాత పోర్టల్ ద్వారా కొత్త ఆర్వోఆర్ చట్టంతో పరిష్కరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కొన్ని రెవెన్యూ చట్టాలను సవరించే పనిలో భాగంగా 2016లో రద్దు అయిన భూ ఆక్రమణ నిరోధక చట్టాన్ని తీసుకొచ్చేందుకు భూ చట్టాల నిపుణులతో చర్చించారు. అలాగే గ్రామస్థాయి ఉద్యోగుల ఎంపికకు సంబంధించి విధివిధానాలపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం వెల్లడించే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో త్వరలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో కొత్త ఆర్వోఆర్ చట్టం, గ్రామ స్థాయి ఉద్యోగుల నియామకం, భూ చట్టాల సంస్కరణ, కొత్త చట్టాల రూపకల్పనపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు.

# అక్టోబర్ 26న విద్యుత్ ఉద్యోగ సంఘాల మహా ధర్నా

తెలంగాణ బ్యూరో 18 (తీన్మార్ న్యూస్): ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల యాజమాన్యాలు తమ చిరకాల డిమాండ్‌లు నెరవేరకుంటే అక్టోబర్ 26న పెద్దఎత్తున నిరసనలు చేపడతామని ఉద్యోగుల సంఘాలు వెల్లడించాయి. దీంతో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీఎస్‌పీడీసీఎల్) లో పనిచేస్తున్న ఉద్యోగులు, చేతివృత్తిదారులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించబడలేదు. దీంతో అక్టోబర్ 26న కార్పొరేట్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తెలిపింది. సీపీఐ(ఎం) అనుబంధ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫరూఖీకి నోటీసులు అందజేస్తూ రానున్న రోజుల్లో తమ డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోకుంటే సమ్మె చేస్తామని తెలిపారు. %ుూాణజూ% ప్రధాన కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్యాలయాల ఉద్యోగులు పాల్గొంటారు. సాయిబాబు మాట్లాడుతూ గత 3-4 ఏళ్లుగా అనేకసార్లు ఫిర్యాదు చేసినా ఉద్యోగులు, ఆపరేషన్లు, మెయింటెనెన్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. అక్టోబరు 25లోగా ఉద్యోగుల ప్రధాన సమస్యలన్నింటినీ సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రీ నెగోషియేషన్ మీటింగ్ (పీఎన్‌సీ) నిర్వహించాలని, లేని పక్షంలో యూనియన్‌కు అనుకున్న ప్రకారం నిరసనలు చేయడం తప్ప మరో మార్గం లేకుండా పోతుందన్నారు. ఇంతలో, %ుూాణజూ% , నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (%చీూణజూ%) ఇటీవల అమలు చేసిన సాధారణ బదిలీ విధానం కారణంగా సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్ , జూనియర్ లైన్‌మెన్‌లతో సహా ఫీల్డ్‌లోని కార్యకలాపాలు , నిర్వహణ సిబ్బంది గణనీయమైన బాధను ఎదుర్కొంటున్నారు. ఆపరేషన్ అండ్ మె-యింటెనెన్స్ (%ూడవీ%) సిబ్బంది బదిలీలు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని, నాలుగేళ్ల సర్వీసు తర్వాతే



బదిలీలు జరగాలనే నిబంధన ఉందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ వైరుధ్యం దాదాపు 23,000 మంది ఫీల్డ్ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 2014 జూన్‌లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నాలుగు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇచ్చిన పదోన్నతులను సమీక్షించాలని తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కూడా విద్యుత్ సంస్థల యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తోంది. రానున్న రోజుల్లో పదోన్నతులు కల్పించకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. తమను రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించి జూనియర్ లైన్స్‌మెన్‌గా పదోన్నతి కల్పించకూడదన్న విద్యుత్తు శాఖ నిర్ణయం పట్ల చేతివృత్తిదారులు సైతం హర్షం వ్యక్తం చేయడం లేదు. వివిధ సమస్యలపై విద్యుత్తు యాజమాన్యం తీరుపై చాలా మంది విద్యుత్ సిబ్బంది అసంతృప్తితో ఉండడం, తమ డిమాండ్లపై ఉద్యోగుల సంఘాలు గట్టిగా నిలదీయడంతో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉంది.

# యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం

**మొదటి పేజీ తరువాయి**



ఉన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా యువతకు అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. స్కిల్ యూనివర్శిటీ లక్షలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడంతో పాటు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లను కూడా అందిస్తుంది. శిక్షణతోపాటు ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పటికే చాలా కంపెనీలు ముందుకు వచ్చాయి. యూనివర్శిటీలో ప్రవేశం పొందడం వల్ల యువతకు ఉద్యోగానికి హామీ ఉంటుంది. కాగా, బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు కూడా స్వీకరిస్తున్నారు. నవంబర్ 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

# డాక్టర్లు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాటు చేయాలని డెసిషన్ తీసుకున్నది. దీనికి సంబంధించి హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఆదేశాలతో కమిటీల ఏర్పాటుకు హెల్త్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో జిల్లా, ఏరియా ఆస్పత్రులు, డైరెక్టర్ ఆఫ్‌మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని టీచింగ్ హాస్పిటల్స్ ఇలా అన్నింటిలోనూ ఈ కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ఇవి హాస్పిటల్స్ భద్రత పెంపుతో పాటు స్టాఫ్ సేఫ్టీలో క్రియాశీలక పాత్ర పోషించనున్నాయి.

**చైర్మన్‌గా మెడికల్ సూపరింటెండెంట్**

కమిటీకి చైర్మన్/చైర్ పర్సన్‌గా మెడికల్ సూపరింటెండెంట్, కన్వీనర్‌గా ఆర్ఎంవో ఉండనున్నారు. స్టేషన్ హౌజ్ ఆఫీసర్, నర్సింగ్ సూపరింటెండెంట్, బయో మెడికల్ ఇంజినీర్, సెక్యూరిటీ స్టాఫ్‌ఇన్‌చార్జి, ఐఎంఏ మెంబర్, సీనియర్ డాక్టర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, సీనియర్ అలైడ్ హెల్త్ స్టాఫ్‌నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉంటారు. అయితే సెక్యూరిటీ, వయలెన్స్ ప్రివెంటివ్ కమిటీలు రెండు వేర్వేరుగా పని చేస్తాయి. ఈ రెండు కమిటీలకు చైర్మన్‌గా సూపరింటెండెంట్ ఒక్కరే వ్యవహరిస్తారు.

**కమిటీ పని తీరు ఇలా**

ఈ కమిటీలు ప్రతి రోజూ ఆస్పత్రులను ఆడిట్ చేస్తాయి. మూడు షిఫ్టులలోని భద్రతపై ఆరా తీస్తాయి. ఆస్పత్రి బయట, వార్డులలోనూ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తాయి. కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల తరహాలోనే అటెండర్లు, పేషెంట్ రిలేటీవ్స్‌కు విజిటర్ పాస్ సిస్టం అమలు చేయనున్నారు. హాస్పిటల్‌కు వచ్చే పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్‌లో స్క్రీనింగ్, సీసీ కెమెరాలతో మానిటరింగ్ ఏర్పాటు చేస్తారు. డాక్టర్ల డ్యూటీ రూమ్స్, రెస్ట్ రూమ్స్ టాయిలెట్స్ వద్ద ఎక్స్‌ట్రా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకుంటారు. డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర హెల్త్ కేర్ స్టాఫ్‌అందరికీ రక్షణ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ఐపీహెచ్ఎస్ 2022 నామ్స్ ప్రకారం సేఫ్టీ మెజర్స్ పాటించనున్నారు. ఇక ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాల పనితీరును చెక్ చేస్తూనే వాటి సంఖ్య మరింత పెంచేలా చర్యలు తీసుకోనున్నారు. ఆ కెమెరాలన్నీ స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయనున్నారు. సీసీ ఫుటేజీ స్టోరేజ్ చేసేలా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులో తీసుకురానున్నారు. ఎప్పటికప్పుడూ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్, ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎక్విప్‌మెంట్, సెక్యూరిటీ మేనేజ్‌మెంట్‌పై రివ్యూ చేయాల్సి ఉంటుంది. చట్టాలపై అవగాహన కల్పించనున్నారు. హాస్పిటల్ సేఫ్టీ కోసం సెక్యూరిటీ స్టాఫ్‌కు డ్రిల్, ట్రైనింగ్ ఇవ్వాలి. మెడికల్, నర్సింగ్, అలైడ్ హెల్త్ స్టాఫ్‌నుంచి నిత్యం ఫీడ్ బ్యాక్ తీసుకొని రివ్యూ మీటింగ్స్ పెట్టాలి. ఆ రిపోర్టును హాస్పిటల్ డెవలప్‌మెంట్ చైర్మన్‌కు సబ్‌మిట్ చేయాలి. 24 గంటల కంట్రోల్ రూమ్‌తో పాటు బారికేడ్ల విధానాన్నీ అందుబాటులోకి తీసుకురానున్నారు.

# మూసి ప్రక్షాళనపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్

**మొదటి పేజీ తరువాయి**

పంపటం కోసమే ముఖ్యమంత్రికి మూసీపై ప్రేమ అని, నోట్ల రద్దు సమయంలో మోడీ మాటలు మార్చినట్లు మూసీపై రేవంత్ రోజుకో మాట మాట్లాడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మూసీ సుందరీకరణ అనే పదం మాట్లాడిందే మొదట రేవంత్ రెడ్డి అని, లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెప్పింది కూడా రేవంత్ రెడ్డినే అని కేటీఆర్ అన్నారు. మూసీపై ప్రభుత్వం అస్సలు సర్వేనే చేయలేదని, తన చేసిన పాపం బయటకి రావటంతో ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పడ్తున్నాయన్నారు. గ్రాఫిక్స్ మాయాజాలంతో రేవంత్ అబద్దాలు చెప్పారని కేటీఆర్ మండిపడ్డారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని, మూసీ సుందరీకరణ చేయాలంటే, లక్ష మంది నిరాశ్రయులవుతారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మూసీని సుందరీకరణ చేయాలనుకున్నామని, లక్షల మంది పొట్ట కొట్టదని కేసీఆర్ సూచించారన్నారు. మహాత్మాగాంధీ బస్ స్టేషన్, మెట్రో స్టేషన్ కూడా రివర్ బెడ్ లోనే ఉన్నాయని, బఫర్ జోన్ లో ఉన్న ప్రతి ఇంటికి ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చిందన్నారు.

ఒక్క పేదవాడి కడుపు కూడా కొట్టకుండా నాగోల్, ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో మూసీని సుందరీకరించామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవ వలనే హైదరాబాద్ రోడ్లపై నీరు నిలవటం లేదని ఈటల రాజేందర్ కూడా అన్నారని, కాళేశ్వరం నీళ్లను గండిపేటకు జోడించటానికి ప్లాన్ చేశామన్నారు కేటీఆర్. అంతేకాకుండా మూసీని మురికి కూపంగా మార్చిన పాపం కాంగ్రెస్ టీడీపీలదే అని ఆయన ధ్వజమెత్తారు. మూసీకి పురిట్లోనే రేవంత్ రెడ్డి ఉరేసే ప్రయత్నం చేస్తున్నారని, మానవీయ కోణంలో మూసీని శుద్ధి చేయాలనుకున్నామన్నారు. పేదల ఇళ్ళు కొట్టాలని మేము అనుకోలే అని, ముఖ్యమంత్రి మాదిరి కాకుండా నల్లగొండ మంత్రులు విషయం తెలసుకుని మాట్లాడాలన్నారు కేటీఆర్.

# మూసీ పునరావాస మహిళా సంఘాలకు ప్రభుత్వం రుణాలు

**మొదటి పేజీ తరువాయి**



మంత్రి సీతక్క మహిళ సంఘాలకు రుణాల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఒక ప్రాంతం నుంచి మరొక చోటుకు వెళ్ళినప్పుడు కొంత కష్టంగా ఉంటుందని, కానీ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూసీ నది వరద ఉధృతి పెరిగితే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రకృతి వైపరీత్యాలు దేశంలో సంభవిస్తున్నాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మంచి వాతావరణంలో మనం జీవించాలన్నారు. మంచి గాలి, నీళ్లు దొరికే ప్రదేశంలో జీవనం సాగించాలన్నారు. ఒక తరం మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఇబ్బందుల్లో నివసించారని, రేపటి తరమైన మంచి వాతావరణంలో బతికేలా చూడాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. మహిళా గ్రూపులలో ఒక్కో మహిళలకు 2 లక్షలు రూపాయలు రుణాలు ఇస్తున్నామని చెప్పారు. రూ.2 లక్షల రుణాల్లో రూ. లక్షా 40 వేలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని, కేవలం రూ. 60 వేలు మాత్రమే మహిళా సంఘాలు కట్టాల్సి ఉంటుందని చెప్పారు. అది కూడా మూడేళ్ల గడువుతో చెల్లించవచ్చు. నేలకు రూ. 2 వేలు తిరిగి ప్రభుత్వానికి కట్టాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

మూసీ మహిళలకు కీలక హామీలు.

ప్రభుత్వం సహాయంతో మంచి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. కుట్టు మిషన్‌లను సైతం మూసీ నది మహిళా సంఘాలకు ఇస్తామని హామీ ఇచ్చారు. వివిధ రకాల వ్యాపారాలకి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. మూసీ నది పునరావాస పొందిన వారి పిల్లలకు అన్ని రకాల విద్యా సదు-పాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు బలాలా, కౌసర్ మొయినుద్దీన్, హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, స్త్రీ నిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కయ్యానికి కాలుదువ్వుతున్న కెనడా

కెనడా ప్రధాని ఓవరాక్షన్ రాను రానూ మితిమీరుతోంది. భారత్‌తో కయ్యం కోసం కాచుక్కుచ్చున్నట్లు కనిపిస్తుంది. తమ దేశానికి వలసొచ్చిన తీవ్రవాది కోసం దేశ భవిష్యత్తునే పణంగా పెడుతున్నాడు. కెనడాలోని సిక్కుల ఓట్ల కోసం సిగ్గు లేకుండా భారత్‌తో దౌత్య సంబంధాలను దెబ్బతీస్తున్నాడు. తమ దేశంలో జరిగిన ఓ తీవ్రవాది హత్యకు ఇటీవల భారత్‌ను నిందించిన ట్రూడో.. ఇప్పుడు, భారత్‌లో జరిగిన హత్యకు కారణమైన బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నాయని ఆరోపించాడు. ఈ ముఠాతో కెనడాలో హత్యలు చేయిస్తున్నారంటూ నోరు పారేసుకున్నాడు. ఏ దేశమైనా మరో దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చాలంటే ఒక అంతర్జాతీయ కారణం ఉండాలి. లేదంటే, అది తమ దేశంపై ఏదైనా ప్రభావం చూపుతుండాలి. అదీకాదూ అంటే, మానవహక్కుల ఉల్లంఘన వంటి వ్యవహారాల్లో కలుగుజేసుకోవచ్చు.. ఓ సలహా ఇవ్వొచ్చు, అభిప్రాయం వ్యక్తీకరించొచ్చు. అలాకాదని, కేవలం వారి రాజకీయ లాభాల కోసం మరో దేశంపై బురద చల్లాలనుకోవడం అవివేకమే అవుతుంది. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ఇదే చేస్తున్నాడు. అమెరికా, చైనాలు సైతం భారత్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంటారు. అలాంటిది కెనడా లాంటి కంట్రీలకు అంత తలపొగరు ఉండటం కాస్త ఆశ్చర్యం కలుగజేస్తుంది. అయినా, కెనడా కయ్యం కావలి అనేటట్లే వ్యవహరిస్తోంది. భారత ప్రభుత్వంపై కెనడా తాజాగా మరోసారి ఆరోపణలు చేసింది. కెనడా గడ్డపై జరుగుతున్న తీవ్రమైన నేరపూరిత చర్యల్లో భారత్‌కు ప్రత్యక్ష ప్రమేయం ఉందని ఆరోపించింది. అయితే, కెనడా అధికారులు, తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలను చూపించలేదు. కెనడాలో ఖలిస్థాన్ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకోవడానికి, లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి భారత్ ఏజెంట్లు పనిచేస్తున్నారని కెనడా ఆరోపించింది. యాదృచ్ఛికంగా.. అక్టోబర్ 12న ముంబైలో జరిగిన ఎన్సీపీ నేత బాబా సిద్ధిక్ హత్యలో లారెన్స్ బిష్ణోయ్‌కు ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉన్న సమయంలో.. కెనడా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య గ్యాప్ మరింత పెరగడానికి కారణం అయ్యాయి. అక్టోబర్ 14 అర్ధరాత్రి ప్రెస్‌తో మాట్లాడిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అధికారులు భారత్‌ను నిందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఈ ప్రెస్‌మీట్‌లో పంచుకున్నారు. దీనితో, పాటు ఇతర సంబంధిత కేసుల్లోనూ భారత ఏజెంట్లు ప్రమేయం ఉందని వెల్లడించారు. కెనడాలో హత్యలు, హింసాత్మక చర్యలకు భారత ప్రభుత్వం హస్తం ఉందని అన్నారు. నిజ్జర్ హత్యలో అనుమానితుల జాబితాలో కెనడాలోని భారత్ హైకమిషనర్ సంజయ్ వర్మ, ఇతర దౌత్యవేత్తల పేర్లను చేర్చారు. అలాగే, కెనడాతో పాటు విదేశాల్లోని పలు సంస్థలను భారత ప్రభుత్వ ఏజెంట్లు సమాచార సేకరణకు ఉపయోగించుకుంటున్నారని కెనడా ఆరోపించింది. కొందరు వ్యక్తులు, సంస్థలను భారత ప్రభుత్వంతో కలిసి పని చేయమని ఒత్తిడి చేసి, బెదిరిస్తున్నారనీ.. ఇక, సేకరించిన సమాచారం ఆధారంగా కెనడాలోని సౌత్ ఏషియా కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడానికి భారత ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ ప్రకటించింది. 2022 జూన్ నెలలో, సింగర్ సిద్ధూ మూస్ వాలా హత్య తర్వాత పంజాబ్‌లో హింసాత్మక నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌స్టర్ల ప్రమేయంపై కెనడాను భారత హైకమిషన్ అప్రమత్తం చేసింది. మూస్ వాలా హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బాధ్యత వహించగా? ఉత్తర భారతదేశంలో క్రైమ్ చేస్తున్న బిష్ణోయ్ ముఠా, ప్రధానంగా కెనడాలో దాని ఉనికికి సంబంధించి భారత్ కెనడాను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో.. తాజా ప్రెస్‌మీట్‌లో దీనిపై ప్రశ్నోత్తరాలు నడిచాయి. సిక్కు సంఘంలోని సభ్యులను భారతీయ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నారా అని కెనడా పోలీస్ అధికారులను జర్నలిస్టులు అడిగారు. దీనికి, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ బ్రిగిట్టే గౌవిన్ మాట్లాడుతూ, దక్షిణాసియా సమాజాన్ని ఈ భారత్ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నాయని.. ప్రత్యేకంగా కెనడాలోని ఖలిస్తానీ అనుకూల అంశాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వ్యవస్థీకృత నేరాలు చేస్తున్న బిష్ణోయ్ గ్రూప్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో లింక్ ఉందని మేము నమ్ముతున్నామంటూ గౌవిన్ వెల్లడించారు. కెనడాలో అతిపెద్ద తీవ్రవాద దాడికి కారణమైన ఖలిస్తానీ ఉగ్రవాదులకు కెనడా ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని భారత్ కూడా ఆరోపిస్తోంది. 1985లో ఎయిర్ ఇండియా ఫ్లైట్-182పై బాంబు దాడిలో 329 మంది మరణించారు. అప్పటి నుండీ భారతదేశాన్ని నిందించడానికి, కెనడాలో భారత్ ప్రతిష్టకు భగం కలిగించడానికి ఖలిస్తానీలు పదేపదే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. సిక్కు వేర్పాటు వాదులైన ఖలిస్థానీ తీవ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలతో సంబంధాలున్న వ్యక్తులకు కెనడా రక్షణ కల్పించడపై భారత్ దశాబ్దాలుగా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలోనే, ఈ ఏడాది మేలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. నిజ్జర్ హత్యతో సంబంధం ఉన్న ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన తర్వాత కెనడా ఇమ్మిగ్రేషన్ విధానాన్ని విమర్శించారు. పంజాబ్ నుండి వ్యవస్థీకృత నేరాలతో లింక్‌లు ఉన్న చాలా మంది ఖలిస్థానీ తీవ్రవాదులను కెనడా స్వాగతిస్తుందనీ ఆరోపించారు. వీళ్లు భారతదేశంలో వాంటెడ్ క్రిమినల్స్ అనీ.. మీరు వారికి వీసాలు ఇచ్చారని కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు. కాగా, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య జరిగిన రెండు రోజులకే బిష్ణోయ్ ముఠా సభ్యులతో భారతీయ ఏజెంట్లు కుమ్మక్కయ్యారని కెనడా ఆరోపించింది. ఇక, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్ వ్యాఖ్యల తర్వాత, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కేసుపై భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎన్నిసార్లు అభ్యర్థించినప్పటికీ భారత్ సహకరించట్లేదని పేర్కొన్నారు. అయితే, ఎలాంటి ఆధారాలు చూపకుండా నిరాధార ఆరోపణలు చేసినందుకు భారత ప్రభుత్వం కెనడాపై తీవ్రంగా మండిపడుతోంది. అక్టోబర్ 14న భారత హైకమిషనర్‌పై కెనడా అధికారులు ఆరోపణలు చేసిన తర్వాత, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఘాటైన ప్రకటనను విడుదల చేసింది.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను సిద్ధం చేయాలి

### పరీక్షలకు హాజరయ్యే వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### టిజీఎస్పీ చైర్మన్ మహేందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజీఎస్పీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్ త్రీ,టూ, పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్ ల ప్రకారం సిబ్బందిని నియమించి, ఎలాంటి



పవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. మూడు పెపర్స్ లకుగానూ నవంబర్ 17, తేదీన ఉదయం, సాయంత్రం, రెండవ రోజు, 18,న ఉదయం ఒక్క పేపర్ లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్ డివిజన్ (13) తొర్రూరు డివిజన్ (8) ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా 7704, మంది పరీక్షలకు హాజరవుతున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, ఆర్సిఓ సంబంధిత శాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని టీజీఎస్పీ చైర్మన్ కు తెలిపారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు,నరసింహారావు, జెఎన్టియూ ప్రిన్సిపల్ బలరాం నాయక్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ సమ్మరీ రివిజన్, స్వీప్ పై అధికారులతో సమావేశం





మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,తో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్- 2025, స్వీప్ ఆక్టివిటీస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ సమ్మరీ రివిజన్- 2025, స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలో 18, సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోనుటకు, యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యాసంస్థలు, గ్రామీణ, పట్టణ పరిధిలలో బూత్ లెవెల్ అధికారులు, స్వయం సహాయక బృందాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, యువత లో చైతన్యం కల్పించి ఓటరుగా నమోదు చేసుకొనుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్, మధుసూదన్ రాజు, స్వీప్ నోడల్ అధికారి జి.మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డిఇఓ రాజేశ్వర్, కలెక్టర్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షల ఎంపిక కేంద్రాలను వెబ్సైట్ లో అప్ లోడ్ చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్సైట్ లో అప్ లోడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ఴూజ%) చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ టిజి పిఎస్సీ కార్యాలయం టిజి పిఎస్సి చైర్మన్, సభ్యులు గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. జిల్లా స్థాయిలో సన్నాహాలు, కేంద్రాల ఏర్పాట్లు, సెక్యూరిటీ, పరీక్షా విధానం మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన




ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎఎస్పీ బోనాల కిషన్, ఆపరేషన్స్ డిఎస్పీ నారాయణ, పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వానాకాలం 24-25, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 -25, వరి ధాన్యంమద్ధతు ధర క్వింటాలుకి ఏ గ్రేడ్ రకం- రూ. 2320/ - సాధారణ రకం రూ,2300/- అదనంగా రూపాయలు 500/- ప్రతి క్వింటా సన్న ధాన్యానికి చెల్లించబడుతుందని, సన్నరకం రూ కి. 2820/ - ఇస్తారన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో ఐకెపి 64, పిఎసిఎస్ 153, జీసీసీ 11, మెప్మా 2, డి ఎఫ్ పి సి ఎల్ 3, ఏఎంసి 1, కలిపి మొత్తం (234) ధా న్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు, ప్రభుత్వ సూచనలకు మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నేరుగా రైతు ఐరిస్ ద్వారా కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూచించిన సూచనల ప్రకారం సంబంధిత ఏజెన్సీలు సిబ్బంది





రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అందుకు ఈరోజు మూడు దఫాలుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు,ల. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యతో పాటు ఏకరూప దుస్తులు, టెక్స్ట్, నోట్ బుక్స్ పంపిణీ గురించిన వివరాలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతిపాదనలు అందజేస్తే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాజీపేట తహసీల్దార్ బావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు 39 జీవాలు మృతి



నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం బోడల దిన్నె గ్రామానికి చెందిన మల్లెపూల లింగయ్య,య లకాని ఆంజనేయులు, చెందిన 300 జీవాలు గ్రామ సమీపంలో పొలం వద్ద మేపుతున్నారు అదే సమయంలో పిడుగుపాటు పడటం 39 జీవాలు మృతి చెందాయి.

# బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత : ఎస్ఐ నరేందర్

### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ



ఆత్మకూర్, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణానికి చెందిన లక్ష్మణరావు అక్టోబర్ 7వ తేదీన ఆత్మకూరు నుండి తన యొక్క మోటార్ సైకిల్ పై వనపర్తికి పోవుచుండగా మార్గమధ్యంలో తన యొక్క మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా వెంటనే స్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితురాలకి ఫోన్ ని శుక్రవారం రోజు ఆత్మకూర్ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికి ఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సి ఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# కొనసాగుతున్న ఐటీ దాడులు

హైదరాబాద్: తెలంగాణపై ఐటీ అధికారులు దృష్టి సారించారు. అన్విత బిల్డర్స్, గూగి ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ సంస్థల్లో సోదాలు గురువారం ఉదయం నుంచి సోదాలు చేస్తున్నారు. ఏక కాలంలో 30 చోట్ల ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అన్విత బిల్డర్స్ అధినేత అచ్యుత్‌రావు, బొప్పరాజు శ్రీనివాస్, బొప్పన అనూప్ ఇళ్లు, పార్టనర్లు, బంధువులు ఇళ్లలో సోదాలు ముమ్మరం చేశారు. హైదరాబాద్, భువనగిరి, కొల్లూరు, రాయదుర్గం, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట సహా తెలంగాణలోని 30 చోట్ల ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఐటీ చెల్లింపుల్లో ఆ కంపెనీ చేసిన అక్రమాలను గుర్తించారట అధికారులు. ఈ క్రమంలో సోదాలు జరుపుతున్నట్లు అధికారుల వెర్షన్. కేవలం హైదరాబాద్ మాత్రమే కాకుండా వివిధ ప్రాంతాల్లో భారీ ఎత్తున రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేస్తోంది. లావాదేవీల నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయని అంటున్నారు. సోదాల్లో లభించిన ఆధారాలతో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి

# ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటింటి ఫీవర్ సర్వే



ములుగు, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ములుగు మండలం రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో తరచుగా విష జ్వరాలతో మరణిస్తున్నారని వార్తాపత్రికలలో ప్రచురిత మౌతుందనీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాలతో, శుక్రవారం జంగాలపల్లి గ్రామంలో రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. ప్రసాద్ ఆధ్వర్యంలో, ఇంటింటి ఫీవర్ సర్వే, 20 టీములతో నిర్వహించడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శి మరియు వైద్య సిబ్బందితో, జంగాలపెల్లిలోని బొడ్రాయి ప్రాంతం వీధిలో ఇండ్లను మరియు పరిసరాలను పర్యవేక్షించారు. పరిసరాల పరిశుభ్రత గురించి డిఎంహెచ్ఓ, పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు సూచించారు. దీనితోపాటు పరిసరాల పరిశుభ్రత, దోమలు పెరిగే స్థావరాలు గురించి మరియు నివారణ చర్యల గురించి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. జంగాలపల్లిలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ దగ్గర మరియు గుడి దగ్గర నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సందర్శించి అక్కడికి వచ్చిన రోగులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, నీటినిలువల గురించి దోమ లార్వాల గురించి మొదలగు విషయాల పట్ల అవగాహన కల్పించారు. విష జ్వరాలు ఒక దోమ కాటు వలన లేదా వాతావరణ మార్పు వల్ల రావడం కాకుండా ఇతర దీర్ఘకాలిక వ్యాధులైన మూత్రపిండాల సంబంధిత, కాలేయ సంబంధిత, ఊపిరితిత్తుల సంబంధిత, థైరాయిడ్ సంబంధిత మరియు శరీర గాయాల వల్ల కూడా జ్వరం వస్తుందని ప్రజలకు వివరించారు. ఏ జ్వరమైన ఒకటి రెండు రోజుల పాటు ఆశల వద్ద గాని ఆరోగ్య కార్యకర్తల వద్ద గాని వైద్యం చేయించుకొని, ఒకవేళ నయంగానిచో ములుగు లోని జిల్లా ఆసుపత్రి యందు వైద్యం చేయించుకోవాలని తెలిపారు. జ్వరం వచ్చినప్పుడు సులభతరమైన జీర్ణమయ్యే ఆహార పదార్థాలను మరియు ఎక్కువ నీరును తీసుకోవాలని వివరించారు. జంగాలపల్లి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాలలో 235 మందికి వైద్యము చేసి, అందులో(10) పది మందికి జ్వరముతో బాధపడుతున్న వారికి డెంగ్యూ ,మలేరియా, ఆర్ డి టి టెస్టులు నిర్వహించారు

మరియు 686 ఇండ్లను టీం ల ద్వారా సందర్శించి 2,865 మందిని జనాభాను కవర్ చేశారు. ఇందులో 1835 కంటైనర్ లలో 135 కంటైనర్లలో లార్వా ఉన్నట్టు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ప్రేమ్ సింగ్, డాక్టర్ రవళి, డాక్టర్ నవ్యరాణి, డాక్టర్ దీప్తి, డాక్టర్ నందకిషోర్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ నవ్య, ఏఎంఓ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, సూపర్వైజర్ దేవేందర్, వెంకన్న, రాజయ్య, హరినాథ్, రమ వైద్య సిబ్బందితోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజావుగా గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు సిద్ధం కావాలి

**తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




హనుమకొండ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. నవంబర్ 17 మరియు 18 తేదీలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు మరియు డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో నిర్వహించు గ్రూప్–2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓ.ఎం.ఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 83 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాలు పరిశీలించి వెంటనే, అప్ లోడ్ చేస్తామని, 2 స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పోలీస్, రెవిన్యూ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధికై కల్పనే ధ్యేయంగా ట్రైనింగ్ కేంద్రాలు




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదు నుండి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యయనం చేసి అడ్వాన్స్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వ తేది వరకు అడ్మిషన్లు కు గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్లు ప్రక్రియ పర్యవేక్షణకు డిపిఓ, డిఆర్డిఓలను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లిలో నిర్మిస్తున్న ఆధునిక శిక్షణా కేంద్రం నిర్మాణ బేస్ మెంట్ స్థాయిలో ఉన్నదని తెలిపారు. కాటారంలో కేటాయించిన భూమి అనువుగా లేదని, అందువల్ల నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉన్నందున పనులు జరగడం లేదని ప్రత్యామ్నయ భూమి కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం డిసెంబర్ 31వ తేది వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించిందని, పనులు వేగవంతం చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాకు అధునాతన శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు.

దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. https://iti.telangana.gov.in ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 8985100563 నంబర్ కు కాల్ చేసి కానీ సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జామ్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

**వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి**

**పీహెచ్సిలలో మందులు అందుబాటులో ఉండాలి**

**ఆర్బిఎస్కె టీం ఎప్పటికప్పుడు టెస్ట్ లను చేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



జనగామ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): వైద్య శాఖకు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య శాఖకి సంబందించిన వివిధ అంశాల మీద అదనపు కలెక్టర్ పింకెష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రివ్యూ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్, పీహెచ్సి, జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రోజుకి రెండు పీహెచ్సి ల వైద్య అధికారులతో, ఏఎన్ఎం, ఆశ లతో ఓపి, గర్భిణీ నమోదు తదితర అంశాలలో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని డి. ఎం. ఏచ్. ఓని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పీహెచ్సి వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు. వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు. దీర్ఘాకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాలలో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్బిఎస్కె టీం క్షుణ్ణంగా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవాలు జరగాలని ప్రయివేట్ ఆసుపత్రిలో అధిక సంఖ్యలో సి సెక్షన్ లు జరుగుతున్నాయని దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఒరింటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్, phc లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు. వచ్చే నెల 5 వ తేదీ వరకు 100 శాతం శాతం ఎన్సిడి స్క్రీనింగ్ సేవలు పూర్తి చెయ్యాలన్నారు. RBSK వాహనాలకు GPS ట్రాకింగ్ అమలు చేయాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు.

# మత్స్యకారులకు సిరులు కురవడమే కాంగ్రెస్ లక్ష్యం

**– చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం**

**– మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ**

**– ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): మత్స్యకార కుటుంబాలలో సిరులు కురవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం శంకరంపేట గ్రామం సరళ సాగర్ ప్రాజెక్టు లో తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీలో భాగంగా ప్రాజెక్టులోకి చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి, చేప పిల్లలను వదిలిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు ఒక వరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ చేప పిల్లలు పెరిగి మత్స్యకారులకు ఎంతో ఉపాధి కలిగిస్తుందనితెలిపారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేప పిల్లల పెంపకం పై దృష్టి సారించినట్లు కోరారు. మత్స్యకారుల సంక్షేమాభివృద్దే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందనిసూచించారు. నియోజకవర్గంలోని చెరువులలో ఉచితంగా చేపలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికోసం పెద్ద ఎత్తున చేప పిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో సిద్ధంగా ఉంచామని తెలిపారు. సరళ సాగర్ లో 4 లక్షలు,శంకర సముద్రంలో 2 లక్షల 40 వేల చేప పిల్లలను వదిలామని సూచించారు. త్వరలో కోయిల్ సాగర్ లో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు. గతంలో మత్స్యకారులు ప్రభుత్వాన్ని చేప పిల్లలు ఇవ్వండి అని మొరపెట్టుకున్న స్పందించలేదని, తమ ప్రభుత్వంలో అడగకున్న బాధ్యతగా చేప పిల్లలను అందజేశామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లేట్ అయిందని, లేట్ అయిన కూడా చేపలు పెరిగి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. మీ అందరి ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మీరందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మత్స్యకారులను కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు.

కులవృత్తులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సబ్సిడీపై అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగు నింపేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది భారీ వర్షాలకు చెరువులు నీటి వనరులన్నీ జలకల సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాలు సిరులు కురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శాంతియుతంగా పోరాడుతున్న నిరుద్యోగులపై లాఠీఛార్జ్

**ఏ మాత్రం సరికాదు : రాపోలు నవీన్ కుమార్**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ఓపెన్ కేటగిరీ లో దళిత గిరిజన బడుగు వర్గాల కు ప్రవేశం లేదంటూ, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రాజ్యాంగ వ్యతిరేక జీవో 29 ను రద్దు చేయాలని అణచివేయబడ్డ వర్గాలకు చెందిన నిరుద్యోగులు వేసిన స్పెషల్ లీవ్ పిటీషన్ (ఎస్ఎల్ పి) ను వెంటనే విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు కు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంత జరుగుతున్నా తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నట్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించడం, న్యాయం కోసం శాంతియుతంగా పోరాడుతున్న నిరుద్యోగులను అశోక్ నగర్ లో అరెస్ట్ చేయడం, కరెంటు కట్ చేయడం, యుద్ధ వాతావరణం సృష్టించడం లాఠీ ఛార్జ్ చెయ్యడం ఏ మాత్రం సరికాదు అని పేద అభ్యర్థులను సోమరులు, పెయిడ్ ఆర్టిస్టులంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం కాంగీయుల రౌడీ సంస్కృతి కి నిదర్శనం అని అందుకే అర్జంటుగా జీవో 29 ను రద్దుచేసి, కేటగిరీల వారిగా కటాఫ్ మార్కులను రిలీజ్ చేసి గ్రూప్–1 ను రీషెడ్యూల్ చేయలి అని ప్రతి దాన్ని రాజకీయ కోణంలో చూడొద్దు అని ప్రభుత్వం అన్నాక తొందరలో తప్పులు జరగొచ్చు. కాని జరిగిన తప్పును సరిదిద్ది, బాధ్యుల మీద చర్యలు తీసుకొని, ముందుకు నడిస్తే అందరికీ మంచిది కదా. కేసీఆర్ గారు విడుదల చేసిన జీవో 55 ప్రకారం అయితే ఇంకా వేల మంది ప్రతిభ ఉన్న పేద అభ్యర్థులకు అవకాశం వచ్చేది. తన హాయంలో గ్రూప్–1 ఎలాంటి కేసులు లేకుండా సాఫీగా జరగాలని ఇప్పటి టీజీపియస్సీ బోర్డు ఛైర్మన్ గారు అనుకోవడం మంచిదే కాని, పేదల నోళ్లు కొట్టి పండగ చేసుకోవడం లాగా ఈ వ్యవహారం అయితే చరిత్ర మిమ్ముల క్షమించదు పేర్కొన్నారు

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ఈనెల 28 హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడువిజ్ఞప్తి చేశారు. నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లోబీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ద%శీ%తాల రాంబాబు, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ను గత ప్రభుత్వం 25 శాతానికి కుదించిందని, కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం కుల గణన చేపడతామని ప్రకటించడం హర్షనీయం అని కులగణన చేపట్టి సాధ్యమైనంత తొందరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీల జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే పెండింగ్లో ఉన్న బి ఫీజు రేయింబర్స్మెంట్లు తక్షణమే విడుదల చేయాలని, రియంబర్స్మెంట్ లభించక అనేక కాలేజీలు మూతపడ్డాయని,మూసి ప్రక్షాళన కొరకు 1,50,000 కోట్లు ఖర్చుపెట్టే రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్కు నిధులు లేవా అని ఆయన ప్రశ్నించారు. త్వరలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దారిద్రరేఖకు దిగుల జీవిస్తున్న బీసీలకు ముందుగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి 50 వేల కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని ఈ సదస్సు నిర్వహిస్తున్నారని, ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాజీ రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీసీ నేత నక్క బాల మల్లేష్ యాదవ్ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు హాజరవుతున్నారని 28వ తేదీ 10 గంటలకు జరగబోయే సమావేశ0 విజయవంతంకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

# గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

**– తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**– వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్**

జనగామ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 17 మరియు 18 తేదీలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు మరియు డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో నిర్వహించు గ్రూప్–2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల



వివరాలతో కూడిన ఓ.ఎం.ఆర్ షిట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 5616మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు,
కలెక్టరెట్ లో స్ట్రాంగ్ రూమ్ ని ఏర్పాటు చేశామని ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# ఆయిల్ ఫామ్ సాగులో జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ప్రగతిపై శుక్రవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఒక్కరిని, ఏఈఓ లను ఆయిల్ పామ్ సాగు పైన కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జులై 27న సమీక్ష నిర్వహించినప్పటి నుండి ఈరోజు వరకు జరిగిన ప్రగతిపై సమీక్షించి మూడు నెలల్లో 300 ఎకరాల ప్రగతి సాధించిన జరిగిందని పేర్కొన్నారు. ప్రగతి ఇంకా మెరుగుపడాలని సూచించారు. ప్రతి ఏ ఈ ఓ కి నెలకు 5 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు. అలాగే ఆయిల్ సీడ్ సిబ్బంది ప్రతి ఒక్కరూ నెలకు 100 ఎకరాల లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. ఏ ఈ ఓ లు ఆయిల్ ఫెడ్, ఉద్యాన అధికారులు ప్రతి మంగళవారం రైతు వేదికలలో జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి విధిగా హాజరై రైతులతో మాట్లాడి వారికి క్షేత్ర సందర్శన చేసి కొత్త రైతులను ఎంపిక చేయాలని సూచించారు. బిందు సేద్యంపై సమీక్షిస్తూ ప్రతి కంపెనీ వారి లక్ష్యాలను విధిగా పూర్తి చేయాలని అలాగే ప్రతి కంపెనీ ఈనెల 125 ఎకరాల చొప్పున



లక్ష్యంగా పెట్టుకొని నెరవేర్చాలన్నారు. ఆయిల్ ఫామ్, బిందు సేద్యం పథకాలపై ప్రతి ఏవో మండల స్థాయిలో క్రమ తప్పకుండా సమీక్షించాలని తెలియజేశారు. మండల స్థాయిలో ఏవోలు, ఏఈవోలు ఆయిల్ ఫెడ్ సిబ్బంది ప్రతి శనివారం సమీక్షించుకోవాలని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశానికి డి ఏ ఓ, డి హెచ్ ఎస్ ఓ, ఎ ఓ, హెచ్ ఓ, ఆయిల్ సీడ్ సిబ్బంది, కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పాలకవీడు, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): పాలకీడు మండల కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులైన ఎం బాలు, వై రామానుజన్, కే వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాములను నేరేడుచర్ల ఎంఈఓ సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా, పాలకీడు ఎంఈఓ, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య అధ్యక్షతన స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమమైన, నాణ్యమైన, గుణవంతమైన విద్య బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు



పొందుతారు అన్నారు. పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

**– సుమారు 60 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్న పోలీసులు**

**– అక్రమంగా బియ్యం తరలిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ లక్ష్మి నర్సయ్య**

పాలకీడు, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం పాలకీడు మండలం పోలీసులు పట్టుకున్నారు. మండలం ఎస్ఐ లక్ష్మి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు మూడు గంటల సమయంలో గుడు గుంట్ల పాలెం, మూసి ఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాలకు సంబంధించిన సుమారు 60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రెండు ట్రాక్టర్ల పై తరలిస్తున్న వ్యక్తులను పట్టుకోవడం జరిగిందనీ ఇట్టి విషయంపై సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# అక్టోబర్ 20న సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు: శ్రీరామ్

వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): పానగల్ మండల కేంద్రంలో ఆదివారం అక్టోబర్ 20వ తేదీన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్ తెలిపారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో మాట్లాడారు. సిపిఐ రాజకీయ విధానం క్యాడర్లోకి బలంగా తీసుకువెళ్లి, గ్రామాల్లో పార్టీని పటిష్టం చేయటం, ప్రజా సమస్యలపై పోరాటం లక్ష్యాలుగా తరగతులు ఉంటాయన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు ఎండి యూసఫ్, ఉమామహేశ్వర్, జిల్లా కార్యదర్శి విజయరాములు సమకాలీన రాజకీయాలు, వివిధ రాజకీయ పార్టీలు సిపిఐ విశిష్టత పార్టీ నిర్మాణం అంశాలపై ప్రసంగిస్తారన్నారు. జిల్లా పార్టీ బాధ్యులు




పాల్గొనాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, గోపాలకృష్ణ, పట్టణ నాయకులు జయమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

# భోధనా ఫీజులు, ఉపకార వేతనాలను విడుదల చేయాలి: కుతుబ్

ఆత్మకూర్, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఉన్న బోధనా ఫీజులు, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల బకాయి రూ. 7700 కోట్లు చెల్లించవలసి ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం బోధనా ఫీజులు ఉపకార వేతనాల చెల్లింపు




విధానం తెచ్చిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయటం లేదన్నారు. రాష్ట్రంలో ఇంటర్లో 1400 కాలేజీల్లో 9 లక్షల మంది విద్యార్థులు 944 డిగ్రీ కాలేజీల్లో ఆరు లక్షల మంది విద్యార్థులు 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో లక్ష ఇరవై వేల మంది 200 పీజీ కాలేజీల్లో 20వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. బోధనా విధులను చెల్లించకపోవడం తో యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. మానసిక వేదనతో వారు చదువుకోలేకపోతున్నారన్నారు.
ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బోధన ఫీజు ఉపకార వేతనం బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేదంటే విద్యార్థుల సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఎస్ శేఖర్, రవికుమార్, ఎండి వసీం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర పథకాలు సకాలంలో అందాలి

**మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్**

వరంగల్ జిల్లా, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి మునిసిపల్ చైర్పర్సన్ గుంటి రజిత,అంగోతు అరుణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీరాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల, జిడబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, స్మార్ట్ సిటీ, హృదయ్, 15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్ (%వ% – నామ్), ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జీ పి), శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ పథకాల పురోగతి పై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నరేగా పథకం క్రింద జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఉపాధి కూలికి వంద రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ క్రింద వంద పనిదినాలు పుర్తి చేసిన వారికి ఉన్నతి క్రింద శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించి జిల్లా లక్ష్యాన్ని సాధించడం పై అధికారులను అభినందించారు. జిల్లా సంక్షేమ శాఖలో అంగన్వాడి సహాయకుల పోస్టుల ఖాళీలు భర్తీ చేయుటకు వెంటనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. సివిల్ సప్లై ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ పటిష్టంగా జరగాలని, బియ్యాన్ని అక్రమ రవాణాకు పాల్పడే రేషన్ షాప్ డీలర్ల పై క్రిమినల్ కేసులు బుక్ చేయాలన్నారు. పబ్లి హెల్త్ ద్వారా గ్రేటర్ వరంగల్ నగరంలో పైప్ లైన్ లో లీకేజీలు అధికంగా ఉండి నగర వాసులకు కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలలో అంతరాయం ఏర్పడుచున్న దృష్ట్యా పబ్లిక్ హెల్త్, బల్దియా అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. నర్సంపేటలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుటకు చర్యలు తీసుకోవడంతో పాటు రేషనలైజ్ చేయాలన్నారు.
స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న పనులలో వేగం పెంచి నిరీష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందించడంతో పాటు, అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరైన 3 అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కోరిన విధంగా గ్రేటర్ వరంగల్ లోని 14వ డివిజన్లో ఏనుమాముల మార్కెట్ వద్ద యూ పి హెచ్ సి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్లో ఉన్న పనులు ఫలితంగా పూర్తి చేయాలన్నారు. జే చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం కింద వరంగల్ జిల్లాకు లక్షల ఎకరాల్లో




సాగు నీరు అందించనున్న దృష్ట్యా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద 944.67 కోట్ల రూపాయల వ్యయంతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో 49 పనులు పూర్తయ్యాయని మిగతా 59 పనులు పురోగ దశలు ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీల పనుల గడువు జులై 20 24 నాటికి ముగిస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి గడువును మార్చ్ 2025 వరకు పెంచడంపై మేయర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా వేసిన మంచినీటి పైప్లైన్లు లీకేజ్ అవ్వడం వల్ల మంచినీటి సరఫరాలో ఇబ్బందులు కలుగుతున్నాయని, సమస్య పరిష్కరించుటకు మునిసిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని కోరారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులు లేని ప్రభుత్వ పాఠశాలను రేశనలైజెషన్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజు తమ నియోజకవర్గాల్లోని పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు.

# పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు తొలగింపు





అమరచింత, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం పరిధిలోని అమరచింత నుండి మస్తీపురం క్రాస్ రోడ్ వద్ద మలుపు దారి ఉంది మలుపు దారి వద్ద విపరీతంగా కంపచెట్లు పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి వీటి ద్వారా ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలుగుతుంది ఈ యూ నేపథ్యంలో అమరచింత పోలీస్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో అక్కడ జెసిబి ద్వారా కంపచెట్ల తొలగించి ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేశారు. దీని ద్వారా మలుపుదారి వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ చేపట్టవచ్చని ఆయన అన్నారు ఈ సందర్భంగా పలువురు ఎస్సై సురేష్ ను అభినందించారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలి

**- మండల మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్**

తుర్కపల్లి: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలందరికీ అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. స్థానిక జే ఏం ఫంక్షన్ హాల్లో జరిగిన తుర్కపల్లి మండల 8వ సీపీఐ(ఎం) మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ,రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దగ్గరికి వస్తున్న ఇప్పటివరకు ఇచ్చినటువంటి హామీ అమలు జరపడంలో కనీసం ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ హయాంలో అనేకమంది పేదలు రేషన్ కార్డు లేక టిఆర్ఎస్ సర్కార్ ఇచ్చినటువంటి డబల్ బెడ్ రూమ్లు పేదలకు పంచక ఒకే ఇంటిలో ఒకటి రెండు కుటుంబాలు నివాసం ఉంటూ అనేక ఇబ్బందులు పడ్డ ప్రస్తుతం అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి కనీసం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అమలు జరిపిన పరిస్థితి లేదని వారు అన్నారు. ఇదే కాకుండా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం నామినేటెడ్ కమిటీలను ప్రోత్సహిస్తూ గ్రామాలలో అర్హులకు కాకుండా నామినేటెడ్ కమిటీల ద్వారా ఎంపిక చేసే ఆలోచన సరైనది కాదని తెలియజేశారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం మాట్లాడుతూ.. తుర్కపల్లి మండల వ్యాప్తంగా అనేకమంది పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.

ఈ మండల మహాసభలో వీరితోపాటు పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్డి,వైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం పార్టీ మండల నాయకులు లింగయ్య, నరసింహ ,మాతయ్య ,వెంకటేష్, కలమ్మ, నాగులు, దుర్గయ్య, వెంకటేష్, నాగరాజు ,పోచయ్య, కనకయ్య, స్వామి, రాజు,హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారులకు జింక అప్పగింత: ఎస్సై కురుమయ్య



**జింకను అటవీ సిబ్బందికి అప్పగిస్తున్న ఎస్సై**

నర్వ, అక్టోబర్ 18 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండలంలోని జక్కన పల్లి శివారు ప్రాంతం వ్యవసాయ పొలంలోకి వచ్చిన జింకపై శుక్రవారం ఉదయం కుక్కలు దాడి చేశాయి.ఆ కుక్కల నుండి జింకను గ్రామస్థులు రక్షించి స్థానిక ఎస్సై కురుమయ్యకు తన కార్యాలయంలో అప్పగించారు. ఎస్సై కురుమయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జక్కన పల్లి గ్రామ శివారులోని పొలంలో మేత కోసం వచ్చిన జింకపై గ్రామ సింహాలు (కుక్కలు) వెంబడించాయి. అక్కడే ఉన్న గ్రామస్తులు గమనించి కుక్కల బారినుంచి జింకను కాపాడి ఎస్సై అందజేయడం జరిగింది. అటవీ అధికారికి అప్పగించారు.ఎస్ఐ సహాయంతో ఫారెస్ట్ అధికారి మరికల్ అందజేశారు. తర్వాత అడవిలో వదిలేశారు. కుక్కల బెడద నుండి జింకను కాపాడిన గ్రామస్తులను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

# మిల్లర్లే కొంటున్నారు పచ్చి వడ్లకు క్వింటాల్ కు రూ.2,200 చెల్లింపు.

నిజామాబాద్ : జిల్లాలో వరి పంట కోతలు మొదలై 20 రోజులు దాటింది. ఇంకా సర్కార్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాకపోయినా, మిల్లర్లే నేరుగా కల్లాల మీదకు వచ్చి జోరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఖరీఫ్ వచ్చిన వడ్లలో ఇప్పటికే 35 శాతం వరకు కొన్నట్టు తెలుస్తోంది. కల్లాల వద్దకు ఏజెంట్ల సహాయంతో చేరుకొని సన్నాలు, దొడ్డురకం తేడాలేకుండా పచ్చివడ్లను క్వింటాల్కు రూ.2,200 ధరకు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు దాదాపు సమానంగా మిల్లర్లు రేట్ఇస్తుండడంతో రైతులు వారివైపే మొగ్గుచూపుతున్నారు. సన్న వడ్లకు ఈ సీజన్ నుంచి క్వింటాల్కు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని పాలకులు నిర్ణయించారు. కానీ, మిల్లర్ల కల్లాల దగ్గరే కొంటుండంతో రైతులు ముందుగానే అమ్మేసుకుంటున్నారు. దీంతో వారు బోనస్ నష్టపోవాల్సి వస్తోంది.

వరుసగా మూడో సీజన్:

జిల్లాలో సాగు భూమి విస్తీర్ణం 5.53 లక్షల ఎకరాలుకాగా రెండేండ్ల నుంచి వరిసాగు అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుత ఖరీఫ్లో రికార్డు స్థాయిలో 4.30 లక్షల ఎకరాలలో వరి పంట వేశారు. అందులో సన్నరకం వరి పంట 4.02 లక్షల ఎకరాలు కాగా, కేవలం 28 వేల ఎకరాలలో మాత్రమే దొడ్డురకం పంట ఉంది. ఏ, గ్రేడ్ వడ్లకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు రూ.2,320, కామన్ రకం సన్నాలకు రూ.2,300 రేట్ కొనసాగుతోంది. మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించింది. వెరసి క్వింటాలడ్లకు కలిపి మొత్తం రూ.2,800 రేట్ దక్కే అవకాశం ఉండటంతో జిల్లా రైతులు ఈసారి సన్న రకం వరి సాగు చేశారు. అయితే 2023--24 ఖరీఫ్, యాసంగిలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మిల్లర్లు జిల్లాలో పండిన వడ్లను భారీగా కొనుగోలు చేశారు. భారీ వర్షాల కారణంగా ఆ రాష్ట్రాలలో వరిసాగు దెబ్బతినడంతో తెలంగాణకు వచ్చారు. ఈసారి కర్నాటక, ఆంధ్రప్రదేశ్ స్టేట్మిల్లర్లతోపాటు నల్గొండ, కోదాడ, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల నుంచి 20 రోజుల కిందే వచ్చిన మిల్లర్లు జిల్లాలో వడ్లు కొనుగోళు షురూ చేశారు. పచ్చివడ్లకు మొదట్లో క్వింటాల్కు రూ.2,450 చెల్లించి ప్రస్తుతం రూ.2,200 ఇస్తున్నారు. ఇప్పటిదాకా సుమారు నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు తెలుస్తోంది. క్వింటాల్ వడ్లకు రూ.30 కమీషన్పై గ్రామాలల వారీగా ఏజెంట్లను నియమించుకుంటున్నారు. దీంతో సర్కారు కొనుగోళ్ల లక్ష్యం దెబ్బతింటోంది.

అంకెలు. సంఖ్యలు దాటని ఆఫీసర్ల ప్రణాళిక,

ఈ ఖరీఫ్లో జిల్లాలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసిన ఆఫీసర్లు, అందులో 8 లక్షల టన్నులు 629 సర్కారు సెంటర్స్ఏర్పాటు చేసి కొనాలని ప్రణాళిక రూపొందించారు. సన్నరకం వడ్ల కోసం 465, దొడ్డురకానికి 164 సెంటర్లను ఓపెన్ చేస్తామని ప్రకటించారు. దసరా పండగ దాటినా ఇంకా సెంటర్లు తెరవలేదు. వడ్లు నింపడానికి కావాల్సిన 1.20 కోట్ల గన్నీ బ్యాగులు, టర్పాలిన్లు ఇంకా జిల్లాకు చేరలేదు. ప్రభుత్వ సెంటర్లు ఓపెన్ అయితే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ అంది ఆర్థికంగా లాభం పొందుతారు. బస్తాకు 3 కిలోల తరుగు తీసున్నా మిల్లర్లు చెల్లిస్తున్న రేట్ కాస్త పరవాలేదనుకున్నా రైతులు బోనస్ మాత్రం నష్టపోతున్నారు. పైగా ప్రభుత్వ కొనుగోళ్ల టార్గెట్కు కూడా పెద్ద దెబ్బే. వచ్చే జనవరి నుంచి రేషన్ కార్డులకు సన్నబియ్యం అందించాలనే సర్కారు నిర్ణయంపై కూడా ఇది ప్రభావం చూపుతుందని అంటున్నారు.

# ఎన్ఈపీని అమలు చేయాల్సిందే


**- వర్సిటీలు నిధుల కోసం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులనుప్రవేశపెట్టాలి**

**- కాంట్రాక్టు అధ్యాపకుల్లో అంకితభావం ఉండదు**

**- ప్రపంచంతోపోటీపడేలావిద్యార్థులను తీర్చిదిద్దుతాం : ఉన్నతవిద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి**

**- బాధ్యతల స్వీకరణ**

హైదరాబాద్: జాతీయ నూతన విద్యావిధానం (ఎన్ఈపీ) 2020ని అమలు చేయాల్సిందేనని తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) చైర్మెన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఈపీ అమలు చేయడం తప్పనిసరి అని చెప్పారు. విద్యారంగం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విధానాలు, చట్టాలే అంతిమంగా అమలవుతాయని వివరించారు. గురువారం హైదరాబాద్లో ఉన్నత విద్యామండలి చైర్మెన్గా బాలకిష్టారెడ్డితోపాటు వైస్ చైర్మెన్గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం కూడా బాధ్యతలను స్వీకరించారు. వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి అభినందనలు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ తనకు చైర్మెన్గా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. తమపై పెద్ద బాధ్యతను పెట్టిందన్నారు. ఎన్ఈపీని కొన్ని రాష్ట్రాలు అమలు చేయడం లేదని చెప్పారు. రాష్ట్రంలో దాన్ని అమలు చేయాల్సిందేనని అన్నారు. ప్రపంచంలో విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపీని తయారు చేసిందన్నారు. అందులో ఉండే మంచిని తీసుకోవాలనీ, విద్యార్థులకు ఏది మంచిదో ఆలోచించి అమలు చేయాలని వివరించారు. విద్యావ్యవస్థ సంక్షోభంలో ఉందన్నారు. ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ, కార్పొరేటీకరణ యుగంలో ఉన్నామని చెప్పారు. సమాజంలో విద్యావ్యవస్థ సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నదని వివరించారు. దీంతో అనేక



సవాళ్లు ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్తో కాకుండా ప్రపంచంతో పోటీపడేలా సిలబస్ను రూపొందించాలనీ, విద్యార్థులను తీర్చిదిద్దాలని చెప్పారు. విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలని సూచించారు. విజ్ఞానం ఉన్నోళ్లే ప్రపంచాన్ని ఏలుతున్నారని అన్నారు. 21వ శతాబ్ధం ఆసియాదేనని వివరించారు. భారత్, చైనా సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకెళ్తున్నాయని చెప్పారు. నల్సార్తో తాను రిజిస్ట్రార్గా, వీసీగా ఉన్నపుడు వినూత్నమైన కోర్సులను ప్రవేశపెట్టానని గుర్తు చేశారు. విద్యార్థుల వద్దకు వెళ్లాలని వివరించారు. తరగతుల్లో చెప్పేదే చదువు కాదనీ, సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందనీ, విద్యార్థులు అనేక విషయాలను తెలుసుకుంటున్నారని అన్నారు. రాబోయే ఐదేండ్లు, పదేండ్లలో విద్యారంగంలో తెలంగాణ ఎలా ముందుకెళ్లాలో ప్రణాళికను రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా ఎలాంటి కోర్సులను ప్రవేశపెడితే బాగుంటుందో ఆలోచించాలని చెప్పారు. విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. నిధుల కొరత, అధ్యాపకుల నియామకాల్లేకపోవడంతో అనేక సమస్యలున్నాయని వివరించారు. కాంట్రాక్టు అధ్యాపకులకు అంకితభావం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులపైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చుకోవడానికి సెల్ఫ్ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. అయితే అందరికీ అందుబాటులో ఉండేలా ఫీజులుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఆర్థిక అధికారి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయదేవత కళ్లు గంతలు తీసేశారు...

న్యూఢిల్లీ: న్యాయదేవత కళ్లకు ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న గంతలు తొలగాయ్. ఇప్పటివరకూ భారతదేశంలో కోర్టుల్లో ఉండే న్యాయ దేవత విగ్రహం కళ్లకు గంతలు కనిపించేవి. ఇకపై న్యాయదేవత కళ్లకు గంతలు ఉండవు. ఈ మేరకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆదేశాలతో సుప్రీం కోర్టులో కొత్తగా ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహాన్ని కళ్లకు గంతలు లేకుండా ఏర్పాటు చేశారు. కళ్లకు గంతలు లేని న్యాయదేవత కొత్త ఫొటోలు వైరల్ అవుతున్నాయి. సుప్రీంకోర్టు నిర్ణయంపై ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. ఇప్పటివరకూ ఓ లెక్క, ఇకనుంచి న్యాయ వ్యవస్థలో మరో లెక్క అని అంటున్నారు.ఇప్పటివరకూ కోర్టుల్లో ఉంటే న్యాయదేవత విగ్రహానికి కళ్లకు గంతలు ఉండేవి. ఇకపై కళ్లకు గంతలు లేకుండా న్యాయ దేవత విగ్రహాలు మనకు దర్శనమివ్వనున్నాయి. న్యాయ దేవత పాత విగ్రహాలలో ఆమె కుడి చేతిలో త్రాసు ఉంటే, ఎడమ చేతిలో పొడవైన కత్తి ఉండేది. కాగా, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన న్యాయదేవత కొత్త విగ్రహం ఎడమ చేతిలో రాజ్యాంగం ఏర్పాటు చేశారు. అంటే రాజ్యాంగం ప్రకారం అందరికీ సమ న్యాయం జరుగుతుందని సుప్రీంకోర్టు సూచించినట్లు అంతా భావిస్తున్నారు. సుప్రీంకోర్టులో తాజాగా ఏర్పాటు చేసిన కళ్లకు గంతలు లేని న్యాయదేవత విగ్రహం హాట్ టాపిక్ అవుతోంది. సుప్రీంకోర్టులోని జడ్జీల లైబ్రరీలో కొత్త న్యాయ దేవత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చట్టానికి కళ్లు లేవు అని, అందుకు న్యాయదేవత కళ్లకు ఉన్న గంతలే నిదర్శనం అని కొన్ని సినిమాల్లో హీరోలు, లాయర్ల డైలాగులు పదే పదే విని ఉంటాం. అయితే ఇకనుంచి న్యాయదేవతకు కళ్లు లేవు, గుడ్డిది లాంటి మాటలు వినపడే అవకాశం లేదు. సంపద, అధికారాన్ని బట్టి బట్టి చట్టాలు, తీర్పులు ఉండవని.. న్యాయదేవతకు అంతా సమానమేనని పాత విగ్రహం ఉద్దేశం. అయితే సీజేఐ చంద్రచూడ్ సహా ధర్మాసనం మార్పును స్వాగతించింది. బ్రిటీష్ కాలంలో తెచ్చిన వ్యవస్థ, విగ్రహాలలో ప్రస్తుత రోజులకు తగినట్లు మార్పు అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల భారత న్యాయ సంహిత చట్టాలను ప్రవేశపెట్టారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం ఇతర మౌలిక సూత్రాలను న్యాయ దేవత అందరికీ ఒకే విధంగా అందిస్తుందని చెప్పడమే కళ్లకు గంతలు లేని న్యాయదేవత విగ్రహం సూచిస్తుందని సుప్రీంకోర్టు భావిస్తోంది. రాజ్యాంగాన్ని అనుసరించి, తగిన రీతిలో శిక్షలు ఉండనున్నాయి. ఇన్నాళ్లు ఉంచిన కళ్లకు గంతల విగ్రహం తప్పు చేసిన వారిని శిక్షిస్తుందని సూచించేది. కానీ తాజాగా కళ్లకు గంతలు తొలగించి, మరో చేతిలో రాజ్యాంగం ఉంచి న్యాయ దేవత విగ్రహాన్ని, న్యాయానికి సరికొత్త అర్థం చెబుతున్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను మరింత సమర్థవంతంగా పరిరక్షిస్తూ, అందరికీ ఒకే రకమైన చట్టాలను అమలు చేస్తున్నట్లు అర్థం వచ్చేలా కొత్త విగ్రహం ఉందని వినిపిస్తోంది.

# మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలు

**- హక్కుల సాధనకు ఉద్యమాలు : ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ**



నల్లగొండ: దేశంలో మహిళలపై రోజురోజుకూ అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు, మహిళల హక్కుల సాధనకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీయూటీఎఫ్ భవనంలో గురువారం ఐద్వా జిల్లా 13వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సంఘం జెండాను ఆవిష్కరించారు. చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాలలేసి జోహార్లర్పించారు. వారి ఆశయ సాధనకు పోరాడుతామని ప్రతినబూనారు. అనంతరం మహాసభలో మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో మణిపూర్ సంఘటన మరువలేనిదన్నారు. మహిళల హక్కుల రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పేదలు, మహిళలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఏడాదికేడాది నిధుల్లో కోత పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకూ ధరలు పెరిగి ప్రజలు కొనలేని తినలేని పరిస్థితి ఏర్పడిందని, ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రతి మహిళకూ నెలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. పావులావడ్డీ రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నానాటికీ మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించనున్న ఐద్వా రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అక్కడ జరగనున్న బహిరంగ సభకు వేలాది మందిగా తరలిరావాలని కోరారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, అధ్యక్షులు నరేష్ మాట్లాడారు. మహాసభ అధ్యక్షవర్గంగా పోలేబోయిన వరలక్ష్మి, జిట్టా సరోజ, తుమ్మల పద్మ వ్యవహరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు చంద్రమౌళి, శంకర్ బృందం పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో దైదా జానకమ్మ, మండల కార్యదర్శులు ఉమా, మంజుల, పార్వతమ్మ, నాగమణి, ఇందిర, కౌసల్య, అరుణ, అంజమ్మ, సాబేర, శరత్, సంధ్యా, నాగమణి, భార్గవి, బొల్లోజు భారతమ్మ పాల్గొన్నారు.

# రెంట్ ఏ బాయ్...ఆర్ గాళ్...

న్యూఢిల్లీ, ఎన్నో సంస్కృతులు, సంప్రదాయాలు, వింతలు ఈ ప్రపంచంలో ఉన్నాయి. ప్రదేశాలను బట్టి వాటి సంప్రదాయాలు మారిపోతుంటాయి. ఇండియాతో పోలిస్తే మిగతా దేశాలు సంప్రదాయాలు వేర్వేరుగా ఉంటాయి. పాశ్చాత్య దేశాలు మన కంటే ఓ 20 ఏళ్లు ముందుగానే ఉంటాయని చెప్పవచ్చు. ఇండియాలో చూసుకుంటే ఎప్పుడో పాశ్చాత్య దేశాల్లో ఉండే కల్చర్ ఇప్పుడు ఇక్కడ ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ ఉండటం ఒక ట్రెండ్ అయిపోయింది. అసలు లవర్ ఉన్నవారిని కంటే లేని వారిని చూసే షాక్ అవుతున్నారు. అలా ట్రెండ్ మారింది.సాధారణంగా గదులు, దుస్తులు, సామానులు వంటివి అద్దెకి ఇస్తారు. కానీ బాయ్ ఫ్రెండ్ లేదా గర్ల్ ఫ్రెండ్ను అద్దెకు ఇస్తారనే విషయం మీకు తెలుసా? అయితే ఇది మన దేశంలో కాదు. అభివృద్ధిలో దూసుకుపోతున్న జపాన్లో గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ను రెంట్కి ఇస్తారు. పూర్తి వివరాల్లో తెలుసుకుందాం.ప్రతి ఒక్కరికి లైఫ్లో అన్ని విషయాలు షేర్ చేసుకునే ఒక వ్యక్తి ఉండాలని కోరుకుంటారు. వాళ్ల బాధలను ఎవరితో షేర్ చేసుకోకుండా మనస్సు లోనే నలిగిపోతుంటారు. ఇలాంటి వారి బాధలను చూడలేక జపాన్ ప్రభుత్వం రెంట్ ఏ గర్ల్ ఫ్రెండ్ లేదా బాయ్ ఫ్రెండ్ విధానాన్ని తీసు కొచ్చింది. బాధలు షేర్ చేసుకోకపోవడం వల్ల ఒంటరితనానికి ఎక్కువగా బానిస అవుతున్నారు. దీని నుంచి విముక్తి కల్పించడానికి జపాన్ ప్రభుత్వం అద్దె పార్ట్నర్ పథకాన్ని ప్రారంభించింది. గంటలు లేదా రోజులు ఇలా పార్ట్నర్ను అద్దెకు తీసుకోవచ్చు. దీనికోసం ప్రభుత్వం కొన్ని



వైబ్సైట్లను కూడా ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వం అనుమతి ఉన్న వెబ్సైట్లలో మాత్రమే అద్దె తీసుకోవాలి. అయితే ఈ స్కీమ్లో ఎక్కువ ఖరీదుకే పార్ట్నర్లను అద్దెకు తీసుకోవాలి. కనీసం గంటకు రూ.3 వేల రూపాయిలు అద్దె కట్టాలి. అయితే కేవలం గంటకు బుక్ చేసుకోవడం కుదరదు. రెండు గంటల పాటు తప్పకుండా బుక్ చేసుకోవాలిఈ స్కీమ్లో మొదటిసారి ఉచితమే. తర్వాత నుంచి మనమే బుక్ చేసుకోవాలి. అయితే మీకు నచ్చిన అమ్మాయి రాదు. నచ్చిన అమ్మాయి కావాలంటే మళ్లీ రూ. 1200 కట్టాలి. అప్పుడే మీరు కోరిన పార్ట్నర్ను అద్దెకు ఇస్తారు. అయితే ఇందులో కొన్ని రూల్స్ ఉన్నాయి. అమ్మాయి లేదా అబ్బాయిని రెంట్ తీసుకుంటే డైరెక్ట్గా వాళ్లతో కాంటాక్ట్ కాకూడదు. అలాగే ఇంప్రెస్ చేయాలని బహుమతులు వంటివి ఇవ్వకూడదు. ఈ రూల్ ఇద్దరికీ వర్తిస్తుంది. ఈ పద్ధతి జపాన్లో ఎప్పటి నుంచో ఉందని సమాచారం. 1990 నుంచే ఈ కల్చర్ ఉందని, ప్రస్తుతం ఇంకా పెరిగిందని తెలుస్తోంది. ఇండియాలో ఇదే స్కీమ్ వస్తుందో? రాదో? ఒకవేళ వస్తే కనీసం 20 ఏళ్లు అయిన పట్టొచ్చు.

# భారత్ అమ్ములపొదిలోకి...ప్రిడేటర్ డ్రోన్లు

న్యూఢిల్లీ: ప్రిడేటర్ డ్రోన్లు చాలా సామర్థ్యం కలిగినవి. అటు ఇంటెలిజెన్స్ సమాచార సేకరణతో పాటు ఈ ప్రెడేటర్ డ్రోన్లు శత్రువును గుర్తించి దాడి చేయగలవు. వాస్తవానికి యుద్ధ భూమిలో సమాచారం ప్రాణవాయువు లాంటిది. కచ్చితమైన టార్గెట్ ను ఎంచుకుని దాడి చేయడానికి సహకరించడంతోపాటు.. ఆయుధాల వృథాను అరికడుతాయి. తాజాగా కొనుగోలు చేసిన ప్రిడేటర్లు దేశ సరిహద్దుల్లో భారత్‌కు ఆధిపత్యాన్ని అందించనున్నాయి. సముద్ర తీరాల్లోనే కాదు.. హిమాలయ శిఖరాల్లో మన సైన్యానికి కొత్త బలాన్ని తీసుకురానున్నాయి. ఇప్పటికే చైనా వద్ద చియాహాంగ్-4, వింగ్‌లంగ్-2.. దాయాది దేశం పాకిస్థాన్ వద్ద షహపర్-2, వింగ్‌లంగ్-2, బైరక్తర్ టీబీ2 వంటి డ్రోన్‌లు ఉన్నాయి. భారత్ వద్ద ఇప్పటి వరకు ఈ స్థాయి యూఏవీలులేవు. కానీ, ప్రస్తుత ప్రెడేటర్ల రాకతో, వద్ద పరిస్థితి మారుతుంది. ఈ డ్రోన్‌లకు అనేక ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి కదలికలను వారు స్పష్టంగా గుర్తించగలుగుతాయి. ఈ ప్రెడేటర్లు శత్రువుల బంకర్లు, రాకెట్లు, క్షిపణి వ్యవస్థలను పసిగడతాయి. వీటి సాయంతో అత్యవసర సమయాల్లో ప్రత్యర్థులపై కూడా దాడి చేసి పట్టుకోగలుగుతాయి. భారత్ ఇప్పటికే ఈ రెండు స్కైగార్డియన్ డ్రోన్‌లను అమెరికాలోని జనరల్ అటామిక్స్ నుంచి లీజుకు తీసుకుంది. చైనా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినప్పుడు తూర్పు లడఖ్‌లో వీటిని మోహరించారు. ఎల్ఏసీ వెంట ఉన్న ఈ మానవరహిత వైమానిక వాహనాలు దళాలకు చాలా స్పష్టమైన చిత్రాలను అందించాయి.ఇటీవల హంటర్ కిల్లర్ గా పిలిచే ఎంక్యూ 9 బీ డ్రోన్ కొనుగోలుకు ప్రభుత్వం తుది ఆమోదం తెలిపింది. భారత సైనిక శక్తిని పెంచే లక్ష్యంతో భద్రతా వ్యవహారాలకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ సీసీఎస్ ఈ ఆమోదం తెలిపింది. ఇందులో అమెరికా నుంచి 31 ప్రిడేటర్ లాంగ్ ఎండ్యూరెన్స్ డ్రోన్‌ల కొనుగోలు, అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాముల స్వదేశీ నిర్మాణానికి సంబంధించిన డీల్‌కు బుధవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎంక్యూ 9 బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్‌లను అమెరికా జనరల్ అటామిక్స్ నుండి ఫారిన్ మిలిటరీ సేల్స్ ఛానెల్ కింద సుమారు 3.1 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యయంతో కొనుగోలు చేస్తారు. దాదాపు రూ.40,000 కోట్లతో అణుశక్తితో నడిచే రెండు జలాంతర్గాములను నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని సీసీఎస్ రెండు ప్రధాన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.ఈ రక్షణ ఒప్పందం అర్థం ఏమిటో మనం అర్థం చేసుకుందాం.. ఎందుకంటే ఇటీవల, తన అమెరికా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో తన సమావేశంలో కూడా ఈ ఒప్పందాన్ని చర్చించారు. ఇదే ఎంక్యూ 9 బీ కిల్లర్ డ్రోన్, దీని ఒప్పందం చాలా కాలంగా చర్చించబడింది. త్వరలోనే ఈ ఒప్పందం తుది రూపుదిద్దు కోవచ్చని మోదీ అమెరికా పర్యటనలో వెల్లడైంది. చివరికి అదే జరిగింది. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్ అనేది సుదూర శ్రేణి డ్రోన్, ఇది అధిక ఎత్తులో నిరంతర నిఘా సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ కిల్లర్ డ్రోన్ లలో సీ గార్డియన్, స్కై గార్డియన్ రెండు ప్రధాన రకాలు. ఎంక్యూ 9 బీ ప్రిడేటర్ డ్రోన్‌లు హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (ఊంఒఇ) విభాగంలోకి వస్తాయి. ఈ డ్రోన్‌లు అత్యాధు నిక నిఘా పరికరాలతో గగనతలంలో ఎక్కువసేపు గడపగలవు. ప్రిడేటర్ డ్రోన్లు 50,000 అడుగుల ఎత్తులో 35 గంటల పాటు నిరంతరంగా ఎగురుతాయి. ఇది గంటకు 442 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. వీటి పేలోడ్ కెపాసిటీ 1,700 కిలోలు. 450 కిలోల బరువున్న బాంబులను మోసుకెళ్లగలదు.వేరియంట్‌లను బట్టి ఈ డ్రోన్‌లలో స్వల్ప మార్పులు ఉన్నాయి.ఎంక్యూ9 బీ ప్రిడేటర్ డ్రోన్లు చాలా దూరం నుండి లక్ష్యాలను ఛేధించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఇవి 1850 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువులను లక్ష్యంగా చేసుకోగలిగేంత శక్తివంతమైనవి. భారతదేశం ఈ డ్రోన్‌లను కలిగి ఉండటంతో, పాకిస్తాన్‌లోని అనేక నగరాలను పర్యవేక్షించవచ్చు. ఇదొక్కటే కాదు. వాటికి చైనాపై కూడా కన్నేసి ఉంచొచ్చు. ఈ డ్రోన్‌లలో అనేక రకాల క్షిపణులు అమర్చబడి ఉంటాయి, ఇవి ట్యాంకులు,నౌకలు లేదా భూమిపై ఉన్న దేనినైనా నాశనంచేయగలవు. అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ పరికరాల కంపెనీ 'జనరల్ అటామిక్స్' తయారు చేసింది.

# ఫుల్ ఫైట్ కు రెడీ అవుతున్న ప్రతిపక్షాలు

హైదరాబాద్: అధికార కాంగ్రెస్‌పై పవర్ ఫుల్ ఫైట్‌కి సిద్ధమవుతున్నాయి ప్రతిపక్షాలు.. పక్కా ప్లాన్‌తో ప్రజాల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యాయి. ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీరును ఎండగడుతూ నవంబర్‌లో ఉద్యమానికి కాషాయం పార్టీ సై అంటుంటే.. కాంగ్రెస్ వన్ ఇయర్ పాలనపై పోరాడుతామంటూ డిసెంబర్‌ను ఫిక్స్ చేసుకుంది బీఆర్ఎస్. మరోవైపు ఎవరెలా వచ్చినా ఏం చేయలేరంటోంది అధికార కాంగ్రెస్. దీంతో తెలంగాణ పాలిటిక్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి.రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ నుంచి ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని క్లారిటీ ఇచ్చారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఒక్క ఇళ్లు కట్టలేదు. పేదలకు ఒక్క ఇళ్లు పంచలేదు? గ్యారంటీలు రోడ్డున పడ్డాయన్నారు.

హామీల పేరుతో రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన ప్రతి హామీపైనా ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.ఇక డిసెంబర్‌తో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుంది. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసింది?? ఎన్ని గ్యారంటీలు అమలు చేసింది?? ఎన్ని హామీలు నెరవేర్చింది?? అంటూ బీఆర్ఎస్ సైతం ప్రభుత్వంపై ఫైట్‌కి సిద్ధమవుతోంది. డిసెంబర్‌లోనే గులాబీ దళపతి రంగంలోకి దిగుతారన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది.రాష్ట్రంలో రాజకీయం రగులుతున్నా బయటకు రాలేదు కేసీఆర్. ఓవైపు రుణమాఫీ పాలిటిక్స్? మరోవైపు హైడ్రా మంటలు.. ఇంకోవైపు మూసీ ప్రక్షాళనపై రాజకీయం ఓ రేంజ్‌లో నడుస్తున్నా?కేసీఆర్ బయటకు రావడం లేదు. ప్రభుత్వం వైఫల్యాలపై ఎలా ముందుకెళ్లాలో కూడా కేడర్‌కు దిశానిర్దేశం చేయలేదు. అంతేకాదు ఆ మధ్య తెలంగాణలో భారీ వరదలు ముంచెత్తిన సమయంలోనూ కేసీఆర్ జనం మధ్యకు రాలేదు. కౌశిక్‌రెడ్డి ఇష్యూ జరిగినా కేసీఆర్ మౌనం వీడలేదు. ఈవన్నీ అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావే మాట్లాడుతున్నారు. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు జనంలోనే ఉంటున్నారు. కేసీఆర్ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ప్రెస్‌నోట్లు కూడా ఇవ్వలేదు. దీంతో కేసీఆర్ ఎందుకు ప్రజల్లోకి రావట్లేదని రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే ఇదే అంశాన్ని క్యాష్ చేసుకుంటోంది అధికార కాంగ్రెస్ పార్టీ. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం కావడంపై మంత్రులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో అధికార పార్టీ విమర్శలకు అదే స్థాయిలో కౌంటర్ ఇస్తూ వస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్‌కి ఎప్పుడు ప్రజల్లోకి రావాలో తెలుసంటున్నారు గులాబీ నేతలు.ఇక ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయంటున్నారు కొందరు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇచ్చే ఆలోచనలో గులాబీ బాస్ ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన మేలేంటో..నష్టమేంటో ప్రజలకే అర్థం అవుతుందని కేసీఆర్ భావిస్తున్నారట. ఏడాది సమయం ఇచ్చి? ఇప్పుడు విమర్శించినా ప్రజలు రిసీవ్ చేసుకునే పరిస్థితి ఉండదని.. ఆలోపే ప్రభుత్వాన్ని టార్గెట్ చేయొద్దని గులాబీ బాస్ అనుకుంటున్నారట. మరి కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తైన తర్వాతైనా గులాబీ దళపతి ఫీల్డ్‌లోకి దిగుతారా..? లేదా అన్నది చర్చనీయాంశమైంది. మొత్తంగా? అటు బీజేపీ ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీలు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డిసైడ్ అయ్యాయి. ఇలా ఇయర్ ఎండ్ పాలిటిక్స్ ఇంకెంత ఆసక్తికరంగా మారుతాయో చూడాలి మరి..

# మహారాష్ట్రలో పీచేముడ్...

హైదరాబాద్: వచ్చే నెలలో జరుగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేయడంపై బీఆర్ఎస్ పార్టీ మౌనం పాటిస్తుంది. జాతీయస్థాయిలో ఎదగడం కోసమే పేరు మార్చుకున్న బీఆర్ఎస్ పార్టీ, సొంత రాష్ట్రంలో అధికారం కొల్పోవడంతో అంతర్ రాష్ట్ర రాజకీయాలకు దూరంగా ఉండనున్నట్లు తెలుస్తుంది. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా పార్టీగా పేరు మారింది. ఆ తర్వాత జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిస్సా, బీహార్ రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆయన మహారాష్ట్రపై ఎక్కువ దృష్టి పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయం కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.బీఆర్ఎస్ మహారాష్ట్రలో 4 భారీ బహిరంగ సభలు నిర్వహించింది. మహారాష్ట్రలో బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోయిన కానీ ప్రధాన పార్టీలకు ఎంతో కొంత పోటి ఇస్తుందని అంతా భావించారు. అప్పట్లో మహారాష్ట్ర నుంచి కొంతమందికి రాష్ట్ర ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియో ఉన్న బాధ్యతలు కూడా అప్పజెప్పారు. అదిలాబాద్ నిజామాబాద్ ఎమ్మెల్యేలకు నాందేడ్‌తో పాటు తెలంగాణకు ఆనుకొని ఉన్న మహారాష్ట్ర ప్రాంతాలకు ఇంఛార్జ్‌లుగా నియమించారు. ఇక అన్ని సిద్ధం చేసుకున్నా తర్వాత ఎన్నికల రంగంలోకి దూకడమే ఆలస్యం అనుకున్న సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ దెబ్బతినడంతో కేసిఆర్ వ్యూహాలు తలకిందులయ్యాయి. అప్పటి నుంచి ఆయా రాష్ట్రాల్లో ఉన్న శాఖల బాధ్యులు, నాయకులు ఒక్కొక్కరిగా రాజీనామా చేయడం మొదలు పెట్టారు. పార్టీ కార్యాలయాలకు కూడా రావడం లేదు. కేసీఆర్ కూడా ఇతర రాష్ట్రాల్లో రాజకీయాలపై దృష్టిపెట్టడం తాత్కాలికంగా ఆపివేసినట్లు చర్చ జరుగుతుంది. తాజాగా మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అందరి దృష్టి మళ్లీ బీఆర్ఎస్‌పై పడింది. గతంలో హడావుడి చేసిన పార్టీ ఇప్పుడు ఎవరికైనా మద్దతిస్తుందా? లేక తెలంగాణ బోర్డర్‌లో ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ వైపు నుంచి మాత్రం ఎలాంటి సమాధానం రావడం లేదు. పూర్తిగా తెలంగాణపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీచేస్తుందా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీలంగా రాణించాలని అనుకున్నా బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతానికి బ్రేక్ పడ్డట్లే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఇక గాంధీలో ఐవీఎఫ్ సేవలు ఉచితం

హైద్రాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానలో తొలిసారి ఐవీఎఫ్ (ఇన్విట్రో ఫెర్టిలైజేషన్) సేవలు అందుబాటులోకి వచ్చాయి. గాంధీ హాస్పిటల్ ఎంసీహెచ్ బిల్డింగ్‌లోని ఐదో ఫ్లోర్‌లో ఉన్న ఫెర్టిలిటీ సెంటర్‌లో ఈ సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ కృత్రిమ గర్భధారణ సేవలను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఐవీఎఫ్ చేసే విధానాన్ని మంత్రులకు డాక్టర్లు వివరించారు. అనంతరం గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ బిల్డింగుల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. సంతానలేమి సమస్య వల్ల ఎంతో మంది దంపతులు ఇబ్బంది పడుతున్నారని, అలాంటి వారికి గాంధీలో పూర్తి ఉచితంగా ఐవీఎఫ్ సేవలు అందిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పేపర్ల మీద ఫెర్టిలిటీ సెంటర్లను ప్రకటించిందని.. కానీ ఆచరణలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని 2017లో చెప్పి, 2023లో అధికారం కోల్పోయేవరకు కూడా అందుబాటులోకి తీసుకు రాలేదని మంత్రి గుర్తు చేశారు.ఈ విషయంలో తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో ఉందని.. అందుకే ప్రకటించిన నెల రోజుల్లోనే ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఎంబ్రియాలజిస్ట్ సహా అవసరమైన స్టాఫ్‌ను నియమించామని, ఎక్విప్‌మెంట్, రీఏజెంట్స్, మెడిసిన్ కొనుగోలు కోసం నిధులు కేటాయించామని చెప్పారు. ఆధునిక జీవన విధానంతో ఎంతో మంది ఇన్‌ఫెర్టిలిటీ సమస్య బారిన పడుతున్నారని, చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటళ్లకు వెళ్లి లక్షలు ఖర్చు చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఒక్క గాంధీకే ఫెర్టిలిటీ సేవలను పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించామని తెలిపారు. మరో 15 రోజుల్లోనే పేట్లబుర్జు దవాఖానలో ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఫెర్టిలిటీ సెంటర్లను, ఐవీఎఫ్ సేవలను విస్తరిస్తామని చెప్పారు. లక్షలు ఖర్చయ్యే చికిత్సను, పూర్తిగా ఉచితంగా అందజేస్తామన్నారు. ఐవీఎఫ్‌ను ఆరోగ్య శ్రీ కింద చేర్చామని ప్రకటించారు. తద్వారా మెడిసిన్స్ ను కూడా ఉచితంగా అందజేస్తామని మంత్రి అన్నారు.గాంధీ మెడికల్ కాలేజీలో చదువుతున్న అమ్మాయిల హాస్టల్ కోసం 7 అంతస్తుల బిల్డింగ్, బాయ్స్ హాస్టల్ కోసం 3 అంతస్తుల బిల్డింగ్, సీనియర్ రెసిడెంట్స్ హాస్టల్ కోసం 6 ఫ్లోర్ల బిల్డింగ్ నిర్మిస్తున్నామని మంత్రి దామోదర తెలిపారు. ఇందుకోసం రూ.80 కోట్లు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే సుమారు రూ.120 కోట్లతో ఉస్మానియా మెడికల్ కాలేజీలో హాస్టల్ బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. హాస్టల్ బిల్డింగుల సమస్యను జూనియర్ డాక్టర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని..

వారు తెలిపిన రెండ్రోజుల్లోనే సుమారు రూ.200 కోట్లు కేటాయించామని ఆనందం వ్యక్తం చేశారు.. పది సంవత్సరాల నుంచి ఉస్మానియా హాస్పిటల్ పెండింగ్ లో ఉందని..పెండింగ్ లో ఉన్న కొత్త బిల్డింగ్‌కు కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. రోడ్డు యాక్సిడెంట్లు, ఇతర ఎమర్జెన్సీ ఘటనల్లో బాధితుల ప్రాణాలు కాపాడేందుకు 74 ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. గోషామహల్‌లో సుమారు 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. క్యాన్సర్ పేషెంట్లను ఆదుకోవడానికి 6 రీజినల్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్టు మంత్రి వెల్లడించారు.

# నెలాఖరుకు రుణమాఫీ పూర్తయ్యేనా..?

నిజామాబాద్: తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తుంది. ఈ ప్రక్రియలో ఇప్పటికే రైతులకు రుణమాఫీ కాగా...పలు సాంకేతిక కారణాలతో పలువురికి రుణమాఫీ నిలిచిపోయింది. రుణమాఫీ కాని వారి సమస్యలు పరిష్కరించి...అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అయ్యేలా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు సాంకేతిక అడ్డంకులు తొలగించే పనిలో ఉన్నారు. మరో 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రులు అంటున్నారు.రుణమాఫీపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 31 నాటికి రూ.2 లక్షలలోపు రుణాలు ఉన్న, అర్హులైన వారందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రకటన చేశారు. నవంబర్ 1 నుంచి రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలున్న రైతుల రుణమాఫీపై ప్రక్రియ చేపడతామన్నారు. దీంతో రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులు... ముందుగా పైన ఉన్న రుణాన్ని అక్టోబర్ 31లోపు క్లియర్ చేసుకోవాల్సి ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నల్లగొండ ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ....గత 5 ఏళ్లలో రైతులు ఏ బ్యాంకులో ఎంత రుణం తీసుకున్నా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం కేబినెట్ నిర్ణయించిందన్నారు.ఇప్పటి వరకూ 22 లక్షల రేషన్ కార్డులు కలిగిన రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నగదు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి రేషన్ కార్డులు మిగిలిన 4 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. రూ.2 లక్షల పైన రుణాల మాఫీపై షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.రైతు భరోసాపై కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారు. త్వరలోనే రైతు భరోసా కింద ఎకరానికి రూ.7,500 అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,000 రైతు భరోసా ఇస్తామన్నారు. 2025 మార్చి 31 లోపు రైతులందరికీ రైతు భరోసా కింద 2 విడతల్లో ఎకరానికి రూ.7,500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు.అర్హులైన రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో రూ.13,500 కోట్లు రెండు విడతలుగా మాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 26 రోజుల్లో రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. మరో రూ.13 వేల కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే రూ.13 వేల కోట్ల రుణమాఫీ పూర్తిచేస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు.

# ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

**- రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి : ప్రొ.హరగోపాల్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి**

**- ఇందిరాపార్క్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష**



ముషీరాబాద్: ఉపా చట్టాన్ని రద్దు చేసి బేషరతుగా రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద 'ఉపా చట్టాన్ని రద్దు చేయాలి- రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి' అని నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా మరణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉపా చట్టానికి టైమ్ ఫ్రేమ్ లేదని, ట్రయల్, బెయిల్ ఉండదని, దుర్మార్గమైన చట్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా చట్టంలో అరెస్టయిన వారిపై కేవలం మూడు శాతమే నేరాలు నిరూపించారని, 97 శాతం నిరూపణ కాలేదని అన్నారు. బీమా కోరేగామ్ కేసులో ట్రయల్ ప్రారంభం కాలేదన్నారు. వరవరావును జైలులో పెట్టారన్నారు. ఈ విషయంపై అప్పటి మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావును, అనేకమంది రాజకీయ నేతలను కలిశానని తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా కూడా చాలా ప్రయత్నాలు చేశారని చెప్పారు. వైకల్యంతో తన పనులు తాను చేసుకోలేని ప్రొ.సాయిబాబాను నిర్బంధించి తీవ్రంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా చనిపోయిన తరువాత సమాజం నుంచి స్పందన.. ఆయనను అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు వచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. దేశంలో రూ.300 లక్షల సంపద ఉంటే, 20 కోట్ల మంది ఆకలితో ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఉపా చట్టం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపా చట్టానికి మోడీ ప్రభుత్వం మరింత విషపు కోరలు పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను దుర్మార్గంగా పదేండ్లు జైల్లో పెట్టిందన్నారు. పౌరస్మృతి చట్టాలను తెచ్చి, ప్రశ్నించే గొంతులను ఉపా చట్టంతో మోడీ ప్రభుత్వం అణచి వేస్తోందని విమర్శించారు. గౌరీ లంకేశ్ లాంటి వాళ్లను ఫాసిస్టు శక్తులు చంపేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వరవరరావు పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రజాస్వామికవాదులందరూ ఒకే వేదిక మీదకు రావాలని, మోడీ మెడలు వంచి ఉపా చట్టం రద్దు కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ, విఎస్.బోస్ మాట్లాడుతూ.. అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఉపా చట్టాల కింద కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా తల్లి చనిపోతే కనీసం చూడటానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేదన్నారు. కానీ డేరా బాబాకు బెయిల్ ఇచ్చారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు దమ్ముంటే ఉపా చట్టం రద్దు కోసం ధర్నా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎ.రవీంద్ర చారి, సీనియర్ నాయకులు పి.ప్రేమ్ పావని, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కె.యాదగిరి, బి.స్టాలిన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.ఆదిరెడ్డి, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రాకు సూపర్ పవర్స్

హైద్రాబాద్: హైద్రాకు మరిన్ని అధికారాలు కట్టబెడుతూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రత్యేక జోవోను జారీచేసింది. పలు శాఖల అధికారాలను హైడ్రాకు బదిలీ చేయటంతో బాటు హైడ్రా కమిషనర్ తీసుకునే నిర్ణయాలపై న్యాయపరమైన వివాదాలు రాకుండా చూసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ నగర పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, ట్రాఫిక్ సమన్వయం, అగ్నిమాపక సేవలు తదితరాలతో కూడిన బాధ్యతలన్నింటినీ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)కు అప్పగిస్తూ, ఒక ప్రత్యేక సంస్థను తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే హైడ్రా చట్టబద్ధతపై పదేపదే కోర్టులకెక్కటంతో ఈ సమస్యలకు విరుగుడుగా ప్రభుత్వం తగిన క్లారిటీతో ఈ జీవోను జారీ చేసింది. జీహెచ్ఎంసీ చట్టం-1955లో గతంలో కేవలం 374, 374-ఎ సెక్షన్లు ఉండేవి. కానీ, తాజాగా సెక్షన్ 374-బి చేర్చుతూ ఆర్డినెన్స్ ద్వారా ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించింది. దీంతో రోడ్లు, నాలాలు, వీధులు, జలవనరులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కులు, ఇతరత్రా ఆస్తుల ఆక్రమణలకు సంబంధించి నోటీసులు ఇవ్వడం, బాధ్యుల నుంచి పత్రాలు కోరడం, ఆక్రమణ నిజమని తేలాక నిర్మాణాలను కూల్చడం, విపత్తులు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవడం వంటి అధికారాలన్నీ జీహెచ్ఎంసీ



కమిషనర్ నుంచి నేరుగా హైడ్రాకు బదలా యిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.దీంతో హైడ్రాకు అదనపు బలం సమకూరినట్లయింది.రాష్ట్ర ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. దీనికి ఐజీ ర్యాంకు అధికారి ఎ.వి.రంగనాథ్ ను కమిషనర్‌గా నియమించింది. అప్పట్నుంచి ఆయన ఆధ్వర్యంలో హైడ్రా దూకుడుగా వెళ్తోంది. అనేక అక్రమ కట్టడాలను తొలగించింది.ఈ క్రమంలో.. చట్టపరమైన అవాంతరాల వల్ల కమిషనర్ రంగనాథ్ ఇతర శాఖలపై ఆధారపడాల్సి వస్తోంది. ఆక్రమణలను తొలగిం చేందు కు.. జీహెచ్ఎంసీ, శివారు మున్సిపాలిటీలు,నగరపాలక సంస్థల ద్వారా నోటీసులు ఇప్పిస్తూ, అనుమతులు రద్దు చేయిస్తూ ముందుకెళ్తున్నారు.ఇప్పుడు 374-బి సెక్షన్ లోని అధికారాలను హైడ్రాకు బదిలీ చేయటంతో.. జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా కమిషనర్‌కు నేరుగా చర్యలు తీసుకునే వెసులుబాటు ఏర్పడింది.

# నియోజకవర్గాలకు దూరంగా మాజీలు

మహబూబ్ నగర్: పదేండ్ల పాటు అధికారంలో ఉండి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నారే తప్ప.. నియోజకవర్గ కేంద్రాలలో ఉ ండడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ అయోమయానికి గురవుతోంది. గులాబీ పార్టీని నమ్ముకుని కొనసాగడమా.. లేదా పార్టీ మారడమా అన్న ఆలోచనలలో క్యాడర్ తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేనాటికి క్యాడర్ లో పెద్ద ఎత్తున మార్పులు జరగవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్థానాల పునర్విభజన, మహిళ రిజర్వేషన్ అమలు ప్రక్రియలు ఒకింత భయపెడుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఏ మండలాలు.. ఏ నియోజకవర్గంలో చేరుతాయో.. తమ సొంత మండలం తాను పోటీ చేయాలని అనుకుంటున్న నియోజకవర్గంలో ఉంటుందో లేదో..!? మహిళా రిజర్వేషన్ అమలు అయి తమ కోరుకుంటున్న స్థానాలు మహిళలకు వెళ్లిపోతే తమ పరిస్థితి ఏంటి ...?అని ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, పునర్విభజన సంగతులు ఎలా ఉన్నా.. ఇప్పటినుండి ఖర్చులు పెట్టడం ఎందుకు అని ఆలోచనలు చేస్తూ మాజీలు.. వచ్చామా.. చూసామా.. వెళ్ళామా..! అన్నట్లుగా వ్యవహరిస్తుండడం పార్టీ క్యాడర్‌లో ఆందోళనలను కలిగిస్తోంది.ఎన్నికల అనంతరం మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు స్థానికంగా ఒకరు కూడా ఉండటం లేదు. పండుగల సమయాలలో ఒక్కరు ఇద్దరు మినహాయిస్తే.. మిగిలిన వారు ఎవరు కూడా నియోజకవర్గ ప్రజలకు.. పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉ ండటం లేదు. పార్టీ కార్యక్రమాలు ఏమైనా ఉంటే నడపదడప వచ్చిపోవడమేనా ఇస్తే పార్టీ క్యాడర్ కు ఇబ్బందులు వస్తే వారికి అండగా కూడా ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు మాజీలు అయితే ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి ఒకటి రెండుసార్లుక్ మాత్రమే వచ్చి వెళ్లినట్టు పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. మాజీలు అంటీముట్టనట్టుగా అన్నట్లుగా ఉంటుండడంతో.. స్థానిక నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం పక్క చూపులు చూస్తున్నట్లు సమాచారం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే లక్ష్యంతో అధికార పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు చేయడానికి పలువురు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించుకుంటే క్యాడర్ ఎవరి దారిన వాళ్ళు వెళ్లడం ఖాయమని పలువురు నాయకులు అంటున్నారు.

# మేడిగడ్డ కృంగుబాటుపై కేసు విచారణ

జయశంకర్ భూపాలపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ కృంగుబాటు పై జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెషన్ కోర్టు లో విచారణ జరిగింది. కేసు తదుపరి విచారణ డిసెంబర్ 27కు వాయిదా పడింది. మేడిగడ్డ ప్రాజెక్టులో నాణ్యత లోపంతో అవకతవకలు జరిగియంటూ జిల్లా స్టేషన్ కోర్టులో సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగ మూర్తి రివిజన్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. తేదీ అక్టోబర్ 02, 2023 రోజున భూపాలపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , హరీష్ రావు , మేఘా కృష్ణా రెడ్డి , రజత్ కుమార్ , హరి రామ్ , శ్రీధర్ అనే ఎనిమిది మంది పై 200 సీఆర్పీసీ పిటిషన్ దాఖలు చేయగా జడ్జి కేసును డిస్మిస్ చేయడం జరిగింది. దీంతో మార్చి 2024 లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సేషన్ కోర్టులో తిరిగి రివిజన్ పిటిషన్ వేయడం తో విచారన లో భాగంగా సెప్టెంబర్ 5వ తేదీన పై ఎనిమిది మంది కోర్టులో హాజరు కావాలని కోర్టు నోటీసులు పంపింది. తదనంతరం...పిటిషనర్ తరుపున న్యాయవాది గంట సంజీవ రెడ్డి (72) మృతి చెందడం జరిగింది. కోర్టు నోటీసులు పంపిన నేపథ్యంలో 5 గురికి మాత్రమే నోటీసులు అందాయి. కేసీఆర్, స్మితా సబర్వాల్, ఎల్ అండ్ టీ ఎండీ సురేష్ కుమార్ కు నోటీసులు అందలేదు. దీంతో సెప్టెంబర్ 05 న హియరింగ్ రోజు హరీష్ రావు తరుపున హైకోర్టు అడ్వకేట్ లలిత రెడ్డి... మేఘా కృష్ణారెడ్డి, రజత్ కుమార్ తరఫున హైకోర్టు అడ్వకేట్ అవధాని....హరి రామ్ తరపున హైకోర్టు అడ్వకేట్ నరసింహారెడ్డి అనే ఐదుగురు హైకోర్టు న్యాయవాదులు హాజరయ్యారు. విచారణ జరిపించిన కోర్టు ఈ కేసును అక్టోబర్ 17 కు ఈ రోజుకు వాయిదా వేసింది. పిటిషన తరపున న్యాయవాది గంట సంజీవరెడ్డి మృతి చెందడంతో పిటిషనర్ రాపోలు భాస్కర్ అనే హైకోర్టు అడ్వకేట్ తో పాటు మరో ఇద్దరు లోకల్ అడ్వకేట్లను పెట్టుకోవడం జరిగింది. దీంతో గురువారం హియరింగ్ కు హరీష్ రావు తరపున లలితారెడ్డి అడ్వకేట్,...మెగా కృష్ణారెడ్డి, రజిత్ కుమార్ తరపున అవధాని అడ్వకేట్. హరి రామ్ శ్రీధర్ తరపున నరసింహారెడ్డి అనే హైకోర్టు అడ్వకేట్ లు ఈరోజు భూపాలపల్లి జిల్లా సెషన్ కోర్టులో హాజరయ్యారు. సామాన్లు అందనివారికి కెసిఆర్ కు స్మితా సభర్వాల్ కు , ఎల్ అండ్ టి ఎండి సురేష్ కుమార్ సమాన్లు పంపనున్నారు

# ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలి

**- పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ చర్యలు**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి: రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించా లని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేం దుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉ న్న పి.హెచ్.సి లు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందు కు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుంద ని జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. మన జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సి లకు గాను ఇప్పటి వరకు 8 పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగిలిన పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా 3 ఆరోగ్య సబ్ సెంటర్ల ఉన్న ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ మరో 25 ఆరోగ్య సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని, దీనికి పాటించాల్సిన అంశాలు, అవసరమైన సామాగ్రి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న సామాగ్రి, ఏక్కడ అవసరమైన వైద్య పరికరాల పై కూడా నివేదిక తయారు చేయాలని, క్రమ పద్ధతిలో మంజూరు చేసి అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి

**- ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి**

**- హాస్టళ్లలోని ప్రతి విద్యార్థికి రూ.2500 కేటాయించాలి: కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ**



మహబూబ్‌నగర్ : జనాభా ప్రాతిపదికన నిధుల కోసం చట్టం చేయాలని, ఎస్సీ, ఎస్టీలకు ప్రయివేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన కేవీపీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, ప్రయివేటు రంగం విస్తరిస్తున్న క్రమంలో వారికి ఆయా రంగాల్లో రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు.

పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నెలా హాస్టళ్లలోని విద్యార్థులకు రూ.2500 చెల్లించాలన్నారు. రాష్ట్రంలో 600 గురుకులాలు ప్రయివేటు భవనాల్లో నడుస్తున్నాయని, వాటికి వెంటనే సొంత భవనాలు నిర్మించాలని కోరారు. గత ప్రభుత్వంలో దళితబంధు పేరు చెప్పి ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్స్ రుణాలు ఇవ్వలేదని.. వారు చెప్పిన దళితబంధు ఇవ్వడంలోనూ విఫలమయ్యారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రతి బ్యాంకులో దళితులు, గిరిజనులకు 15 శాతం రుణాలు తప్పనిసరిగా అందజేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ 10 ఏండ్ల కాలంలో సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేయకుండా పక్కదారి పట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, లైంగికదాడులు, హత్యలు, అరాచకాల నివారణకు దేశవ్యాప్తంగా చర్చ జరిగి సమగ్ర చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘన, అసమానతలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. రాజ్యాంగాన్ని నీరుగార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు కుట్ర పన్నుతున్న బీజేపీ విధానాలపై ఉద్యమాలు చేయాల్సిన అవసరముందన్నారు. పూలే, అంబేద్కర్ ఆలోచనా విధానాలను అమలు చేసేందుకు దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు, నాయకులు లక్ష్మిదేవి, ఆదివిష్ణు, రాములు, సురేష్, హన్మంతు, ఖాధర్, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

# ఇషా ఫౌండేషన్ లో చిన్నారులపై వేధింపులు

హైదరాబాద్: అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ఇషా ఫౌండేషన్ ఆధ్యాత్మికత ముసుగులో చిన్నారులపై వేధింపులకు పాల్పడే వారి పెంపకానికి కేంద్రంగా నిలుస్తుంది అని మాజీ అధ్యాపకులు యామిని రాగానే తెలిపారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఆశ్రమ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఉష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు.. విష విద్య ఇషా ఉష సంస్కృతి ఇషా నిషా హోమ్ స్కూల్లో 8,000 మంది పైగా విద్యార్థులు న్నారని తెలిపారు. ఉషా సెంటర్లో విద్యా కార్యక్రమాల పేరుతో ఇషా సంస్కృతికి చెందిన బాలికలను అత్యధిక దీక్షలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో ఎనిమిదేళ్ల బాలికపై పలుమార్లు అత్యాచారం జరిగినప్పుడు బయటకు రాకుండా మౌనం వహించారని వారు తెలిపారు. ఉష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు తాను సాక్షాతపరమైన ఆత్మ అని మరియు కరుణతో నిండి ఉన్నాడని ఇషా సంస్కృతి మరియు ఇషా విద్యార్థులపై జరుగుతున్న ఆకృత్యాలపై ఎప్పుడు నోరు విప్పడం లేదని తెలిపారు. 12వ తరగతి చదువుతున్న ఆఫ్రెడీ మరణం యజమానియం నిర్లక్ష్యం వల్లే జరిగిందని వివరించారు. ఇషా ఫౌండేషన్ ఇషా ఎడ్యుకేషన్ చేస్తున్న ఈ దురాగతాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి: మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మహాకవి వాల్మీకి జయంతి పురస్కరిం చుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉ త్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని కలెక్టర్ తెలిపారు.

మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమ ని కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు ప్రకాష్ సునీత ,పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి రాంగ్ ఫైర్....

హైదరాబాద్: బీఆర్ఎస్‌కు అన్ని బ్యాక్ ఫైర్ అవుతున్నాయి. ఏ అంశంతో ముందుకు వెళ్దామనుకున్న సక్సెస్ కావడం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఉంది. అమృత్ స్కీంలో స్కాం ఆరోపణలు.. మూసీ లూటిఫికేషన్ కామెంట్.. హైడ్రా విషయంలో ఆర్డినెన్స్‌తో బ్రేక్.. ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌లోనూ చేసిన వ్యాఖ్యలన్నీ రివర్స్ అవుతున్నాయి. అన్నీ గత ప్రభుత్వ నిర్ణయాలేనని ప్రస్తుత సర్కారు క్లారిటీ ఇవ్వడంతో పాటు సీఎం వేదికలపై స్పష్టంగా చెబుతుండటంతో కక్కలేక మింగలేని పరిస్థితి బీఆర్ఎస్‌కు నెలకొంప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. ప్రస్తుతం చేసే పనులన్నీ ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా చేస్తున్నారని పార్టీ వర్కింగ్ కేటీఆర్ తన విమర్శలతో స్పీడ్ పెంచారు. కానీ ఆయన వ్యూహాలన్నీ బెడిసి కొడుతున్నాయి. ప్రతి అంశం ఫెయిల్ అవుతోందని పార్టీలోనే చర్చకు దారితీసింది. అమృత్ స్కీం టెండర్లలో అవినీతి జరిందని.. ఏకంగా రూ.8,888 కోట్ల స్కాం జరిగిందంటూ కేటీఆర్ ఆరోపించారు. అందులో సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అయిన సృజన్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి రూ.1,137 కోట్ల టెండర్లు కట్టబెడ్డారంటూ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి స్పందించి కేటీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా ఉ న్నాయంటూ నోటీసులో తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.ప్రతిసారి తనపై ఆరోపణలు చేసే ప్రత్యర్థి పార్టీల లీడర్లకు లీగల్ నోటీసులు పంపే కేటీఆర్‌కు.. సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు పంపించడం ఇప్పుడు పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అమృత్ టెండర్లపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని అభిప్రాయపడ్డారు. సృజన్‌రెడ్డి అనే వ్యక్తి రేవంత్‌రెడ్డికి సొంత బావమరిది కాదని.. తనకు అల్లుడు అవుతారని చెప్పుకొచ్చారు. సృజన్‌రెడ్డికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ తీవ్రవిమర్శలు చేశారు. హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట అని మండిపడ్డారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట... ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే అని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు. మూడ్రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోతున్నవారికి 'డబుల్' ఇండ్లు, రూ.25 వేలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పిస్తామనే భరోసా ఇచ్చారు. 2017లో బీఆర్ఎస్ మూసీ సుందరీకరణకు రూపకల్పన చేసిందని దానినే కొనసాగిస్తున్నామని సీఎం వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా డైలమాలో పడింది.హైడ్రా విషయంలోనూ బీఆర్ఎస్‌కు బ్యాక్ ఫైర్ అయింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న ఇండ్లను కూల్చివేతకు శ్రీకారం చుట్టింది. అయితే దీనిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. 'మేము నిర్మిస్తే – మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం – మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి – లక్షల కూల్చివేతలు మీవి' అని మండిపడ్డారు. హైడ్రా పేరుతో బుల్డోజర్ రాజ్యం నడుపుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయితే దీనిపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. అధికారాలు సైతం కల్పించింది. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ నగర పరిధిలో నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను కాపాడే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతో పాటు సిబ్బందిని కూడా పెద్ద ఎత్తున నియమించడంతో అక్రమ నిర్మాణాలపై మరింత దూకుడును పెంచనుంది. దీంతో కేటీఆర్ ఒకటి తలిస్తే.. మరొకటి అయింది.ఇప్పుడు నేవీ రాడార్ స్టేషన్‌ను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌ను నిర్మించొద్దని పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. దాదాపు 2,900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికి వేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలో ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపటమేమిటనీ ప్రశ్నించారుఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. దీనికి సీఎం ఘాటుగా స్పందించారు. 2017లోనే నేవీ రాడర్ స్టేషన్‌కు భూ బదలాయింపు జరిగిందని, అప్పుడు అంగీకరించి ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని..

వివాదాలకు తెరలేపేవారు దేశ రక్షణ, భద్రతపై ఆలోచించాలని సూచించారు. దేశ భద్రతకు ముప్పు ఏర్పడే పరిస్థితుల నుంచి కాపాడటానికి ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టును వివాదాస్పదం చేయడం సరికాదని సూచించారు. కేటీఆర్.. ప్రభుత్వాన్ని ఇరుకునబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలన్నీ తుస్ మంటున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఏదీ కలిసి రావడం లేదని, పార్టీ పటిష్టం ఎలా అనేదానిపైనా అధిష్టానం మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ప్రజల్లోకి ఏ అంశంతో ముందుకెళ్లాలి.. ఎలా వారి మద్దతు పొందాలనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు.

# యాదగిరిగుట్టకు వచ్చేనెయ్యి స్వచ్ఛమైనది.....



యాదాద్రి: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రసాదంలో వాడే నెయ్యి నాణ్యత బాగుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు సర్టిఫికెట్ ఇచ్చారని ఆలయ ఈవో భాస్కరావు తెలిపారు.. యాదాద్రి కొండపై తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు విష యాలను వివరించారు. యాదాద్రీశుడి ప్రసాదంలో వినియోగించే నెయ్యిని పరిశీలించేందుకు ఇటీవల షాంపిల్స్ తీసుకెళ్లారని, వాటిని పరిశీలించిన తరువాత నాణ్యత బాగుందని అధికారులు వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. లడ్డూ తయారీతో పాటు ఇతర ప్రసాదాలకు ప్రతి రోజు వెయ్యి కిలోల నెయ్యిని వాడుతున్నామన్నారు. సంవ త్సరానికి రూ.15 కోట్ల విలువైన నెయ్యిని మదర్ డెయిరీ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మదర్ డెయిరీ నుంచి 40 సంవత్సరాలుగా నెయ్యిని టెండర్ ధరల ప్రకారమే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నెయ్యి శాంపిలన్ను ప్రతి నెల పరీక్షలకు పంపుతామన్నారు. మదర్ డెయిరీ ద్వారా నెయ్యి కొనుగోలు టెండర్ వచ్చే సంవత్సరం మార్చి 31 వరకు గడువు ఉందని, కానీ, ప్రభుత్వం విజయ డెయిరీ నుంచి నెయ్యిని వాడాలని ఆదేశించిందని చెప్పారు. విజయ డెయిరీ నెయ్యిని వాడాలా.. మదర్ డెయిరీ నెయ్యి వాడాలా అనే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు..

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**